ఈనాడు
సిద్దిపేట

ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు



అన్నదాత ఎదగాలని..

ఆర్థికంగా మెరవాలని

సమష్టి సాగును ప్రోత్సహించిన సీఎం కేసీఆర్

ఈనాడు, సంగారెడ్డి

అన్నదాత ఆర్థికంగా బలోపేతం కావాలంటే భిన్నసాగు పద్ధతులు పాటించాలి. ఒకే తరహా పంటల సాగుకు స్వస్తి చెప్పి లాభాన్నిచ్చే పంటలు వేయాలి. పశువులనూ విధిగా సాకాలి. ఒక్కరుగా కాకుండా ఊరంతా సమష్టిగా వ్యవసాయం చేస్తే అద్భుతాలు సాధించొచ్చని ముఖ్యమంత్రి కేసీఆర్.. తన దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపేట ప్రజల్లో ఆలోచన రేకెత్తించారు. వారికి అండగా ఉండి ఆచరించేలా చూస్తున్నారు. రాష్ట్రంలో రైతులు బాగుపడేలా ఆయన తెచ్చిన సంస్కరణలను మెచ్చి భారత ఆహార వ్యవసాయ మండలి 2017 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ నాయకత్వ అవార్డును ప్రకటించింది. కోతల్లేని విద్యుత్తు సరఫరా, వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.8వేల సాయం, ప్రతి ఎకరాకు సాగు నీరిచ్చేందుకు ఆయన చేస్తున్న కృషి.. తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో తను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని దత్తత గ్రామాల రైతులను ముందుండి నడిపించడంలో ఆయన సఫలమైన తీరు, స్వతహాగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్న అంశాలను ప్రస్తావిస్తూ అందిస్తున్న కథనమిది.

> **అందిపుచ్చుకొని ఆచరిస్తున్న దత్తత గ్రామాల ప్రజలు**

నాయకుడై నడిపించారు..

ఒకవైపు రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తూనే.. మరో వైపు దత్తత గ్రామాల్లోని ప్రజలు సామూహిక వ్యవసాయం చేసేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎర్రవల్లి, నర్సన్నపేటలకు చెందిన గ్రామస్తులంతా కలిసి కూర్చొని ఏయే భూముల్లో ఏ పంటలు వేయాలి? నీటి లభ్యత ఉన్నచోట ఎలాంటి పంటలు సాగు చేస్తే మేలు? అనే అంశాన్ని నిర్ణయించుకుంటారు. గ్రామాభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. దాని ప్రకారమే ఇక్కడ పంటల సాగు

మిగతా 7లో


హుస్నాబాద్‌లో వర్షం 7

చినుకు రాలి.. పుడమి పులకరించి.!

హుస్నాబాద్‌లో అత్యధికంగా 4.25 సెం.మీ నమోదు

మొక్కేవారు తప్ప తీర్చేవారేరి..! 3

బడిలో కమిటీలు.. బహుముఖ ప్రతిభకు వారధులు 8,9

సిద్దిపేట టు బెంగళూరు.. ఇక సులభం 16



జిల్లా ఆసుపత్రి


నిర్మాణంలో 300 పడకల ఆసుపత్రి

ప్రభుత్వ వైద్యం... బలోపేతం

న్యూస్‌టుడే, సిద్దిపేట

సిద్దిపేటలో ప్రభుత్వ వైద్యం బలోపేతం అవుతోంది. రోగులకు సేవలు మరింత సమర్థంగా అందనున్నాయి. యువ వైద్యుల చేరికతో విభాగాలన్నీ కొత్త పుంతలు తొక్కనున్నాయి. నూతన సేవలకు బాటలు పడనున్నాయి. జిల్లా ఆసుపత్రి, మాతాశిశు సంరక్షణ కేంద్రానికి భారీగా సీనియర్ రెసిడెంట్ వైద్యులను ప్రభుత్వం నియమించింది. ఇక వైద్య కళాశాల ఏర్పాటుకు కసరత్తులో భాగంగా మరో 30 మంది వైద్యులకు ప్రత్యేకంగా బాధ్యలు అప్పగించింది. కార్పొరేట్‌ను మించి వైద్య సేవలు అందించే దిశగా అడుగులు పడుతున్న అంశంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

సిద్దిపేటలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అఖిల భారత వైద్య మండలి ప్రతినిధుల బృందం తనిఖీకి వచ్చేనాటికి అవసరమైన వ్యవస్థలు, వైద్యులను నియమించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా, మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి కలిపి 71 మంది సీనియర్ రెసిడెంట్ వైద్యులను నియమించారు. సాధారణంగా పీజీ పూర్తయ్యాక ఏడాది పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఏడాది పాటు వైద్యులు ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సిద్దిపేటకు 71 మందిని కేటాయించగా... ఇప్పటికే 56 మంది రిపోర్టు చేశారు. వారంతా యువకులు కావడంతో ఉత్సాహంతో వైద్య సేవలు అందించడానికి అవకాశం కలుగనుంది.


విధుల్లో చేరడానికి వచ్చిన సీనియర్ రెసిడెంట్ వైద్యులు

- 71 మంది సీనియర్ రెసిడెంట్ వైద్యుల కేటాయింపు
- 56 మంది చేరిక
- మరో 30 మంది కేటాయింపు

రేడియాలజిస్టు, ఆర్థోపెడిక్, పిల్లల వైద్యులు ఆరుగురు, గైనకాలజిస్టు, పాథాలజిస్టులు ఐదుగురు, మత్తు, నేత్ర, ముక్కు, చెవి, గొంతు, చర్మ వ్యాధి నిపుణులు నలుగురు, చాతీ, జనరల్ మెడిసిన్ వైద్యులు ముగ్గురు, కమ్యూనిటీ మెడిసిన్, మైక్రోబయోలజీలో ఇద్దరు, సైక్రియాటిస్ట్, అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీలో ఒక్కో వైద్యుడు జిల్లా ఆసుపత్రిలో రిపోర్టు చేశారు. వివిధ విభాగాల్లో మరో 15 మంది రిపోర్టు చేయాల్సి ఉంది. ఇలా విస్తృత సంఖ్యలో యువ వైద్యులను కేటాయించడంతో వైద్యసేవలకు ఊతం లభించనుంది. వీరిలో అవసరం ఆధారంగా జిల్లా, మాతా శిశు సంరక్షణ ఆసుపత్రికి కేటాయించారు. విధులను కూడా నిర్దేశించినట్లు ప్రతిపాదిత వైద్య కళాశాల డైరెక్టర్ తమిళ్ అరసి వెల్లడించారు. కొన్ని విభాగాల్లోని నిపుణులు వైద్య కళాశాల ప్రారంభం అయ్యాక నేరుగా సేవలు అందిస్తారని, అప్పటి వరకు కళాశాల ఏర్పాటుకు జరిగే కసరత్తులో పాల్గొంటారని వెల్లడించారు. వీరితో పాటు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు చెందిన మరో 30 మంది వైద్యులకు ఇక్కడ బాధ్యత అప్పగించారు. వీరు వైద్యకళాశాలలో వివిధ విభాగాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు కాగితం పని (పేపర్ వర్క్)లో ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద తాజాగా 56 మంది యువ వైద్యులు చేరడం, మరో 15 మంది చేరికకు అవకాశం ఉండడంతో జిల్లా, ఎంసీహెచ్‌లో సేవలు బలోపేతం కానుండడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

25వ తేదీ నాటికి రేషన్ సరకులు పంపిణీ చేయాలి


'దీపం' లబ్ధిదారులను గుర్తించండి: జేసీ పద్మాకర్

సిద్దిపేట, న్యూస్‌టుడే: ఈ-పోస్ విధానంలో ఈనెల 25వ తేదీనాటికి రేషన్ సరకులు పంపిణీ చేయాలని సంయుక్త పాలనాధికారి పద్మాకర్ ఆదేశించారు. సిద్దిపేట తాత్కాలిక కలెక్టరేట్ నుంచి ఆర్డీఓ, తహసీల్దార్లతో శనివారం దృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దీపం పథకం లబ్ధిదారులను గుర్తించాలని, బతుకమ్మ చీరల పంపిణీకి జాబితా రూపొందించాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ నోడల్ అధికారిగా ఉంటారన్నారు. గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, డీలరు ఎంపిక ప్రక్రియలో పాల్గొంటారన్నారు. సెప్టెంబర్ 20 నుంచి తొమ్మిది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సమీక్షలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పురుగుల బియ్యంతో వండేదెలా..?

దుబ్బాక: దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నభోజనం వండే బియ్యంలో పురుగులు వచ్చాయి. ఈ బియ్యాన్ని వండలేమంటూ వంట నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా బియ్యం సంచుల్లో నల్లపురుగులు వస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బియ్యం సంచులు మార్చి పురుగులు లేనివి ఇవ్వాలని తెలిపారు. మండల విద్యాధికారి వెంకటయ్య ఈ బియ్యాన్ని పరిశీలించారు. సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు.


పురుగుల బియ్యాన్ని చూపిస్తున్న వంట నిర్వాహకులు


ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తుట్టెలు కట్టిన బియ్యం

PART - II

FINANCIAL BID Date: 19/8/17

Sub: TENDER FOR SUPPLY OF GRAMA HARITHA SEINIKUDU KIT (Crowbar, Spade, Secateur, Billhook, Jacket), TO THE DRDO, DRDA SIDDIPET DISTRICT

NAME OF THE TENDERER:

Sl No	Supply of Tools	Specifications	Quantity
1	Crow bar	Should be made with TATA Steel with following specifications i) Containing BIS Standards IS:-704-1984. ii) Sharpened Chisel and crow bars (Octagonal) of 25 mm Size, 1650 mm long with tolerance of +20/- 10mm and weighting 6.7 Kgs. iii) Length of Chisel end- 70mm iv) Diameter of hammer end - 22mm v) Tip point Thickness - 2.5 mm vi) Tip point with - 12 mm	400 No's
2	Spade	ISI (TATA Brand)	400 No's
3.	Falcon Seateur Economy M1	Cutting capacity 8 mm, Total length 170mm, By pass cutting action (ie with cutting mechanism that of a sissors effecting a cut with two blades bypassing each other, Gives a neater cut than the anvil type). Light Weight. Hardened steel weight. Comfortable plastic grip. Safety Lock.	400 No's
4	Falcon with Plastic grip Bill Hook FBH-706	SKU-AG.GA7.1430334, Type of Product- Bill Hook, Sub Type- with Plastic grip, Length-495 mm, Material- High Carbon Steel Blade, Cutting Dia-9.44 Inch, Model No-FBH-706	400 No's
5	Reflective Safety Jackets	**Background Fabric-** 65% Polyster + 35% Cotton inner surface for better comfort made from bright glossy yarn, adhering to Indian Standard as per EN 471 **Colour Required:** Green **Size-** The universal size is **Length:** 26 inches and width 24 inches, However sizes can be customized on confirmed orders. **Visibility:** Reflective material shall be visible from 300 mtrs. **Reflectivity** - The Reflectivity material shall have maximum reflective of 500 cd/lux (Refer Test Certificate) **Washability-** The reflective tape shall be approved tested for sustaining 50 Washes (Refer Test Certificate)	400 No's

The Tender forms will be issued from 21.08.2017 to 23.08.2017 at 3.00 p.m. Tender form can be had from the office the DRDA, Siddipet District on cost of Rs.1,000/- in shape of DD in favour of DRDO, DRDA, Siddipet District on any nationalized bank. The last date for submission of filled Tender forms 23.08.2017 upto 4.00 p.m and sealed Tenders will be opened on 23.08.2017 at 5.00 p.m. EMD for 10,000/- as to be deposited. For any other details contact Cell No. 7095507557

Sd/- **JOINT COLLECTOR & CHAIRPERSON DPC**
Siddipet District

పాము కాటుతో బాలుడు మృతి

నంగునూరు రూరల్: పాము కాటుతో బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి సిద్దన్నపేటలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు... ఖమ్మం జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన శ్రీనివాస్-మణకమ్మ దంపతులు స్థానికంగా వలస కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు. సిద్దిన్నపేట నుంచి మల్లారం వరకు చేపట్టిన రెండు వరుసల రహదారి పనుల్లో భాగంగా ఇతర కూలీలతో కలిసి పాల్గొంటూ సిద్దన్నపేట శివారులోని గుడిసెలో నివాసం ఉంటున్నారు. శనివారం తెల్లవారుజామున వారి కుమారుడు సిద్ధు(6)కు పాము కాటు వేయడంతో తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితికి చేరడాన్ని గమనించి నంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఎవరూ లేకపోవడంతో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడి వైద్యులు బాలుడు అప్పటికే మృతి చెందినట్లు చెప్పడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

'విజ్ఞాన తీరాలకు చేర్చేది పుస్తక పఠనమే'



మాట్లాడుతున్న గ్రంథాలయ శాస్త్ర ఆచార్యులు లక్ష్మణరావు

సిద్దిపేట టౌన్: శరవేగంగా విస్తరిస్తున్న సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొని పుస్తక సంపదను సొంతం చేసుకోవాలని ఓయూ గ్రంథాలయ శాస్త్ర ఆచార్యులు, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 'ఉన్నత విద్యలో సార్వత్రిక విద్యా వనరులు' అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో విలువైన లక్షలాది గ్రంథాలను డిజిటలైజేషన్ చేయడంతో అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్రంథాలయ నిర్వహణలో వస్తున్న మార్పులను నిర్వాహకులతో పాటు విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. నిరంతర పుస్తక పఠనం విజ్ఞాన తీరానికి చేరుస్తుందన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైందన్నారు. సదస్సు నిర్వహణ కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాలంలో ఉన్న పుస్తక వనరులను అందుబాటులోకి తెచ్చేందుకు సదస్సు నిర్వహించామన్నారు. అధ్యాపకులు డా. హరినాథశర్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ గ్రంథ పాలకుడు రవి అంతర్జాల సహాయంతో గ్రంథాలయ వనరుల వినియోగంపై వివరించారు. అధ్యాపకులు నాగుల వేణు, అయోధ్యరెడ్డి, గ్రంథ పాలకుడు రవికుమార్, నల్గొండ జిల్లా నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాయక ఆచార్యులు యాదయ్య వివిధ అంశాలపై మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, సహాయక ఆచార్యులు గోపాల సుదర్శనం, ఏవీ శర్మ, హుస్సేన్, రాజ్‌కుమార్, భవాని, నవీన్, రమేశ్‌బాబు, శ్రీనివాసరావు ఉన్నారు.

ఎన్‌సీసీతో ఉద్యోగ అవకాశాలు

సిద్దిపేట టౌన్: రాష్ట్ర రాజధానిలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు. హైదరాబాద్ గోల్కొండలో జరిగిన పంద్రాగస్టు సంబురాల్లో రాష్ట్రస్థాయి పరేడ్‌లో కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు బీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థి బి.నవీన్, బీకామ్ ద్వితీయ సంవత్సర విద్యార్థి ఎం.వెంకటేశ్‌లు కవాతు చేశారు. ప్రత్యేక శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల తరువాత శనివారం కళాశాలకు చేరుకున్న విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి సభ్యులు జి.పాపయ్య, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ శ్రీనివాస్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన యువత దేశసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు ఎన్‌సీసీలో రాణిస్తే ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చన్నారు. అభినందించిన వారిలో పలువురు అధ్యాపకులు ఉన్నారు.


ఎన్‌సీసీ కేడెట్లను అభినందిస్తూ..

మొక్కేవారు తప్ప తీర్చేవారేరి..!


కొమురవెల్లి ఆలయం

- బృహత్ ప్రణాళిక అమలులో 'మల్లన్న'పై శీతకన్ను
- ఆలయ అభివృద్ధిపై నిర్లక్ష్యం
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చొరవ అవసరం


మల్లికార్జున స్వామి మూలవిరాట్

చేర్యాల, న్యూస్‌టుడే

తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధిపై మొదటి నుంచి పాలకులు నిర్లక్ష్య వైఖరినే అనుసరిస్తున్నారు. కొమురవెల్లికి వచ్చిన నేతలు, అధికారులంతా 'మల్లన్న'కు మొక్కులు మొక్కడమే తప్ప, వాటిని తీర్చుకోవడం లేదు. స్వామి దర్శనానికి కొండ ఎక్కిన వారు ఇక్కడి అసౌకర్యాలను చూసి అది చేస్తాం, ఇది చేస్తామని దేవుడికి హామీలిచ్చి కొండ దిగగానే మరిచిపోతున్నారు. ఇలా దాదాపు ఏడేళ్లుగా అభివృద్ధి ప్రణాళిక మరుగున పడిపోతోంది. ఆర్భాటాల కోసం తయారు చేస్తున్న కలల ప్రాజెక్టులన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇక సామాన్య భక్తులు మాత్రం కనీస సౌకర్యాలకు నోచుకోకుండా అల్లాడుతున్నారు. రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధికి రూ.వందల కోట్లతో వరాల జల్లులు కురిపిస్తున్న రాష్ట్రాధినేత సొంత జిల్లాలో సొంత నియోజకవర్గాన్ని ఆనుకొని ఉన్న ఆలయంపై అలసత్వం ప్రదర్శిస్తున్నారు..

- కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ పరిధిలో బృహత్ ప్రణాళిక అమలు చేయాలన్న ప్రతిపాదన కొన్నేళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు. దేవాదాయశాఖ మంత్రిగా పని చేసిన నేతలు, రాష్ట్ర, కేంద్ర మంత్రులు, దేవాదాయ ధర్మాదాయ రాష్ట్ర అధికారులు, అధికార పార్టీల నేతలు 'మల్లన్న' దర్శనానికి వచ్చిన సందర్భంలో దీనిపై సమాలోచనలు చేయడం, అనంతరం మరచిపోవడం ఆనవాయితీగా మారింది.
- మొన్నటికి మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు సైతం ఇప్పటికీ అమలు కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక తెరాస అధికారంలోకి వచ్చాక మొదటిసారి జరిగిన స్వామి వారి కల్యాణోత్సవానికి 2014 డిసెంబరు 21న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చారు. అనంతరం కురుమ సత్రం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ ఆలయ అభివృద్ధిపై ఇలా మాట్లాడారు... 'మంచి సుందరమైన గుట్టలు కొన్ని ఉన్నాయ్. గ్యారంటీగా పొరంబోకులే అయి ఉంటాయ్. తిరుపతిలో నిర్మించినట్టు గ్యారంటీగా మంచి కాటేజీలు, విల్లాస్‌లు నిర్మించొచ్చు. ప్రజలకు మేలు కలిగించొచ్చు. ఈ రోజే కలెక్టర్‌కు ఆదేశాలిచ్చి తప్పకుండా ఇక్కడ, ఇక్కడ్నే కాదు మన స్వాగత ద్వారమే దైతే రాజీవ్ రహదారి మీద ఉందో.. అక్కడ కూడా ఒక శివలింగం పెట్టినారు. అక్కడ కూడా ఐదారెకరాల స్థలం కేటాయిస్తే అది కూడా ఉపయోగపడతది. ఈ రెండు కూడా ఏర్పాటు చేస్తానని నేను మనవి చేస్తున్నా...' అంటూ సాగింది ఆయన ప్రసంగం. ఆ తర్వాత అతిథి గృహంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేసీఆర్ పలు పనులకు సుముఖత వ్యక్తం చేశారని, వీలైనంత తొందరగా కింది పనులు చేసేందుకు ప్రణాళికలు అడిగినట్లు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి (కేసీఆర్ వెళ్లిపోయాక) ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఆ తర్వాత రూ.35 కోట్లతో పలు అభివృద్ధి పనులతో కూడిన ప్రతిపాదనలు తయారు చేశారు. బుక్‌లెట్లను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు గతంలో చెప్పారు. ఇప్పటికీ వాటి ఊసే లేదు.

గత ప్రభుత్వ కాలంలోనూ ఆర్భాటాలే...!

తెలంగాణ రాకముందు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జనగామ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య భారీ నీటిపారుదల శాఖతో పాటు దేవాదాయ శాఖ మంత్రిగానూ పని చేశారు. ఆ హోదాతో స్వామివారి కల్యాణానికి కూడా హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. అప్పట్లో ఆయన కూడా ఎంతో ఆర్భాటంగా బృహత్ ప్రణాళికను తయారు చేయించారు. హైదరాబాద్‌కు చెందిన మారుతీ కన్సల్టెన్సీ నిర్వహించిన సర్వే ఆధారంగా తయారు చేసిన ప్రణాళికపై 2011లో మంత్రి ఛాంబర్‌లో ఆయన దేవాదాయశాఖ అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.


ఏడాది క్రితం రూపొందించిన ప్రణాళికను చూపుతున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి


గతంలో రూపొందించిన బృహత్ ప్రణాళిక నమూనా

అధికారులదీ అదే దారి...

కొమురవెల్లి ఆలయ అభివృద్ధి విషయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల తీరూ నేతలను మరిపించేలా ఉంది. 2011లో అప్పటి ఆ శాఖ కమిషనరు జేఈఎస్ ప్రసాద్ స్వామివారిని దర్శించుకున్న అనంతరం స్థానిక ఒకటో నంబరు అతిథి గృహంలో అధికారులతో సమీక్షించారు. కొమురవెల్లి ఆలయాన్ని బృహత్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తామని, గతంలో జరిగిన నిర్మాణాలన్నీ భవిష్యత్తు ప్రణాళిక లేకుండా జరిగాయని, ఫలితంగా వాస్తుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన పనులు దేవాదాయ శాఖ, ప్రభుత్వ నిధులతో చేయవచ్చునని, వీటికి దాతలు ముందుకు రారని తెలిపారు. భవనాలు, కాటేజీల నిర్మాణాలు దాతలతో నిర్మించవచ్చన్నారు. ఆలయం ముందు భాగంలో ప్రాకారం విస్తరిస్తే ఎక్కువ మందికి ఉపయోగకరంగా ఉంటుందని, కోనేరు వద్ద సీసీ రోడ్డు, రాజగోపురం, గంగరేణి చెట్టు వద్ద పైకప్పు శాశ్వతంగా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. స్వామివారు వెలిసిన గుట్టను ఆనుకొని నిర్మించిన భవనాలు ఆలయ గోపురం కంటే ఎక్కువ ఎత్తుగా ఉన్నాయని, అలా ఉండటం వాస్తువిరుద్ధమన్నారు. కాటేజీలు ఆలయానికి వీలైనంత దూరంలో ఉండాలని, ఆలయం చుట్టూ ప్రశాంత వాతావరణం ఉండాలని, అందుకు చెట్లు, గార్డెనింగ్ చేయాలన్నారు. ఆలయానికి రాగానే భక్తులకు మానసిక ప్రశాంతత కలగాలని అన్నారు. కొండపై వెలసిన రేణుకా ఎల్లమ్మ ఆలయానికి వెళ్లేందుకు మెట్లు నిర్మిస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఇన్ని చెప్పినా అందులో ఏ ఒక్కటీ అమలు కాలేదు.

కొసమెరుపు: రెండు మూడు పర్యాయాలు ఆలయ అభివృద్ధికి సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేసి తయారు చేసిన మాస్టర్ ప్లాన్ బుట్ట దాఖలయింది

భక్తుల ఇబ్బందులు పట్టించుకునే వారెవరు..!

బ్రహ్మోత్సవాలకు కొమురవెల్లికి వచ్చే సామాన్య, మధ్య తరగతి భక్తులకు నిలువ నీడలేక నానా తంటాలు పడుతుంటారు. ఆలయం వద్ద 500లకు పైగా కాటేజీలున్నా, కేవలం 116 మాత్రమే ఆలయానికి చెందిన భూమిలో భక్తులు నిర్మించిన కాటేజీలు ఉన్నాయి. అవి సామాన్య భక్తులకు 'అందని ద్రాక్షే'. ఎందుకంటే వాటిని నిర్మించిన దాతలు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు రానప్పుడు, ఆలయ వర్గాలకు అవసరం లేనప్పుడు మాత్రమే భక్తులకు ఇస్తారు. దీంతో భక్తులు ప్రైవేటు కాటేజీలను ఆశ్రయించక తప్పదు. ఇదే అవకాశంగా స్థానికులు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. తడకల పందిళ్లకు సైతం రూ.500 అద్దె చెల్లించక తప్పని పరిస్థితి. సామాన్య భక్తులు గత్యంతరం లేక రోడ్లపైనే ఎక్కడ కొంచెం ఖాళీ స్థలం దొరికితే అక్కడే విడిది ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆరుబయటే వంటలు చేసుకుంటారు. ఎనిమిదేళ్ల క్రితం భక్తుల విడిదికి నిర్మాణం చేపట్టిన డార్మెటరీ హాల్ నేటికీ మొండిగోడలతో వెక్కిరిస్తోంది. ఇటీవల నాలుగు చోట్ల స్నానఘట్టాలు ఏర్పాటు చేసినప్పటికీ వేలాదిగా తరలివచ్చే భక్తులకు అవి ఏ మూలకు సరిపోవు. దీంతో ఆలయానికి వచ్చే మార్గమధ్యలో వ్యవసాయ బావుల వద్దే స్నానాలు ముగించుకొని వస్తారు. జాతరలో భక్తులు గొంతు తడుపుకోవాలంటే డబ్బు చెల్లించాల్సిందే. మిషన్ భగీరథ పథకం కింద ఈసారి భక్తులకు శుద్ధినీటిని తాగిస్తామని చెబుతున్న అధికారులు ఇప్పటికీ చర్యలు చేపట్టలేదు. గుట్టపై కొలువై ఉన్న స్వామివారి తోబుట్టువు 'రేణుకా ఎల్లమ్మ' దర్శనానికి వెళ్లాలంటే భక్తులకు యాతన తప్పదు. స్వామి దర్శనం తర్వాత అమ్మవారికి బోనం సమర్పించడం ఆనవాయితీ. నెత్తిన బోనం పెట్టుకొని భక్తులు పూనకాలతో కొండపైకి వెళ్లాలి. కొండపైకి వెళ్లేదారి ప్రమాదకరంగా, పెద్దపెద్ద బండరాళ్లతో ఇరుగ్గా ఉంటుంది. కనీసం మెట్లు నిర్మిస్తే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

వ్రతం.. పూజితం.. శ్రావణం

నాచగిరిలో ప్రత్యేక పూజలు

వర్గల్, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం నాచారంగుట్ట భక్తసంద్రమైంది. శ్రావణ మాసం చివరి శనివారం కావటంతో భక్తులు క్షేత్రానికి పోటెత్తారు. ఉదయం నుంచి పలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం ప్రధానాలయంలో అర్చకులు మూలవర్యులకు క్షీరాభిషేకాలు వేదమంత్రోశ్ఛరణలతో నిర్వహించారు. దర్శనామూర్తులను పువ్వుల దండలు, పట్టువస్త్రాలతో కమనీయంగా అలంకరించారు. సత్యనారాయణ స్వామి వ్రతమండపానికి ఉదయం నుంచి భక్తులు ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి చేరుకున్నారు. పురోహితులు సత్యనారాయణస్వామి మహిమలను కథలుగా చెబుతూ భక్తులతో వ్రతాలు చేయించారు. మరోవైపు మహామండపంలో ఉదయం అర్చకులు నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన స్వామివారి సేవోత్సవంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఛైర్మన్ యాదగిరి ఆధ్వర్యంలోని ధర్మకర్తల మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.


సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

విద్యాధరి.. భక్తుల ఝురి

వర్గల్, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం వర్గల్ విద్యాధరి ఆలయంలో శనివారం భక్తులు పోటెత్తారు. శ్రావణ శనివారంతో పాటు శని ప్రదోశం ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయానికి వివిద జిల్లాల నుంచి తరలివచ్చారు. దీంతో క్షేత్రంలోని శనిదేవుని ఆలయంలో శనిపూజలు, సరస్వతి మాత సన్నిధిలో అక్షరాభ్యాసాలు పెద్ద సంఖ్యలో జరిగాయి. ప్రధానాలయంలో అమ్మవారికి ఉదయం విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేకాలంకరణ జరిపారు. మరోవైపు సారస్వత సభామండపంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు విడతలవారీగా రుత్వికులు శనిపూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులు శనిదేవునికి తైలాభిషేకాలు నిర్వహించారు. ఆపై పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులందరికీ అమ్మవారి మహాప్రసాదం(అన్నదానం) అందజేశారు.


శనిపూజలు నిర్వహిస్తున్న భక్తులు

సిద్దిపేట

మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం వాయిదా

బెజ్జంకి, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించాల్సి ఉన్న ఉమ్మడి మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. ఉదయం నుంచి ఎడ తెరపి లేకుండా కురిసిన వర్షం కారణంగా సభ్యుల గైర్హాజరును పరిగణనలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశామని, తదుపరి తేదీని ప్రకటిస్తామని ఎంపీపీ ఒగ్గు దామోదర్ తెలిపారు.

సమస్య.. చిత్రం.. పరిష్కారం

వాట్సాప్‌లో సమస్యల నివేదనకు ప్రాంతాల వారీగా చరవాణి నంబర్లు..

సిద్దిపేట: 98850 89979
సిద్దిపేట టౌన్: 99635 85053
సిద్దిపేట అర్బన్: 94928 30010
సిద్దిపేట రూరల్: 91774 54529
చిన్నకోడూరు: 94923 02029
నంగునూరు: 94401 26566
బెజ్జంకి: 94409 42189

న్యూస్‌టుడే, సిద్దిపేట రూరల్

సీసీ దారులు.. మురుగు కాల్వలు లేమి... విద్యుత్తు స్తంభాలు లేకపోవడం తదితర సమస్యలతో సిద్దిపేట మండలంలోని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్య చిన్నదైనా అధికారులు స్పందించి సరైన పరిష్కారం చూపడం లేదని వాపోతున్నారు. మండంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నా తొలుత వీటిని పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు 'న్యూస్‌టుడే' వాట్సాప్ ద్వారా కోరుతున్నారు. ఆయా సమస్యలు.. వాటికి అధికారుల సమాధానాలు ఇలా...

మట్టి దారులతో అవస్థలు



సమస్య: మండలంలోని రావురూకుల గ్రామ ఎస్సీ కాలనీలో కొన్ని వీధుల్లో మట్టి దారులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నాం. వెంటనే సీసీ దారులు నిర్మించాలి. **- రాజు, రావురూకుల**

సమాధానం: పరిశీలించి సీసీ దారులు నిర్మాణానికి ప్రతిపాదిస్తాం.

- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట

గుంత... రాకపోకలకు చింత



సమస్య: మండలంలోని బుస్సాపూర్ ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైపు లైన్ల ఏర్పాటుకు గుంత తవ్వి వదలేశారు. రాత్రిపూట రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. అధికారులు సమస్య పరిష్కరించాలి. **- విష్ణు, బుస్సాపూర్**

సమాధానం: సంబంధిత గుత్తేదారుకు సూచించి తక్షణం గుంతను పూడ్చివేయిస్తాం. **- రజిత, ఏఈ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, సిద్దిపేట**



మురుగు కాల్వలు నిర్మించాలి

సమస్య: మండలంలోని రాఘవాపూర్ బీసీ కాలనీలో మురుగు కాల్వలు నిర్మించక పోవడంతో సమస్య ఉత్పన్నమవుతోంది. అధికారులు స్పందించి కాల్వలు నిర్మించాలి.

- రామకృష్ణ, రాఘవాపూర్

సమాధానం: సమస్య తీవ్రత ఆధారంగా త్వరలో మురుగు కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట

విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేయరూ..



సమస్య: మండలంలోని పుల్లూరులో వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్తు స్తంభాలు లేక తీగలు చేతికందే విధంగా ఉన్నాయి. పలుమార్లు అధికారులను కోరినా ఫలితం లేదు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలి.

- శివగౌడ్, పుల్లూరు

సమాధానం: సమస్య తీవ్రత ఆధారంగా తక్షణం విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం.

- రమేశ్, విద్యుత్తు శాఖ ఏఈ, సిద్దిపేట

ట్రస్ట్ భవన నిర్మాణానికి అంకురార్పణ



భవన నిర్మాణానికి శంకుస్థాపన

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేట పారిపల్లి వీధిలోని బంగారు మైసమ్మ దేవాలయ ట్రస్ట్ భవన నిర్మాణానికి శనివారం అంకురార్పణ జరిగింది. ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు గంప శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు యాద శ్రీనివాస్, నేతలు పుల్లూరి శివకుమార్, కన్నయ్య, కృష్ణ, మంకాల నవీన్, పల్లె శంకర్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి: సీపీఎం



వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

న్యూస్‌టుడే, సిద్దిపేట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రేవంత్‌కుమార్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ శనివారం సిద్దిపేట తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో ఇవ్వాలని, బకాయిలను మాఫీ చేయాలన్నారు. జీఎస్టీతో సామాన్యులకు అధిక భారం పడుతుందన్నారు. తక్షణం ఉద్యోగ ప్రకటనలు విడుదల చేసి పెద్ద సంఖ్యలో నియామకాలు చేపట్టాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. నాయకులు కనకయ్య, అంజయ్య, భాస్కర్, మహేశ్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం భద్రం

బెజ్జంకి, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇళ్ల ఆవరణలు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంతీయ ఇన్‌ఛార్జి రాజమౌళి అన్నారు. శనివారం ముత్తన్నపేట అనుబంధ గ్రామం క్రాసింగ్‌లో సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు సుధాకర్‌రెడ్డి రోగులకు పరీక్షలు నిర్వహించగా సిబ్బంది మందులు పంపిణీ చేశారు. శుద్ధినీటిని తాగాలని, ప్రతి ఒక్కరు శౌచాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉపసర్పంచి వెంకటమ్మ, విజయ, డీఏలు ఆగయ్య, జితేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



నినాదాలు చేస్తున్న తపాలా ఉద్యోగులు

సిద్దిపేట టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు పట్టణంలో తపాలా కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, రాష్ట్ర కోశాధికారి ఆంజనేయులు మాట్లాడారు. జస్టిస్ కమలేష్ చంద్ర నివేదికను అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలు తీర్చాలన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

సెర్ప్ ఉద్యోగుల వినూత్న నిరసన

సిద్దిపేట టౌన్: డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మండల స్థాయి ఉద్యోగులు, అకౌంటెంట్లు, ఆపరేటర్లు, సిబ్బంది సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట చేపట్టిన జిల్లా స్థాయి నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా శనివారం ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేశారు. మండల అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి బాలనారాయణ, బాలరాజు మాట్లాడారు. 12 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నామని వాపోయారు. కనీస వేతనం రూ.18,500 అమలు చేయాలని, ఆరోగ్య బీమా, ఆరోగ్యకార్డుల సదుపాయం కల్పించాలని, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. 2013లో అప్పటి ప్రభుత్వం సీబీవో హెచ్ఆర్ అమలు చేయాలని తెలిపినా ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. సీఎంవో కార్యాలయం నుంచి సెర్ప్ సీఈవోకు సమస్యల పత్రం అందినా చర్యలు శూన్యంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భూ సేకరణకు రైతులు సహకరించాలి: ఆర్డీఓ



వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో శంకర్‌కుమార్

బెజ్జంకి, న్యూస్‌టుడే: ఇల్లంతకుంట మండలంలోని అంతగిరి ప్రాజెక్టుకు అనుసంధానంగా మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ నిర్మిస్తున్న ఉప కాలువల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు రైతులు సహకరించాలని హుస్నాబాద్ ఆర్డీవో శంకర్‌కుమార్ అన్నారు. డీ-4, డీ-5 ఉప కాలువల నిర్మాణంలో భాగంగా శనివారం గుండారం, కల్లేపల్లి, బేగంపేట గ్రామాల్లో రైతులు కోల్పోతున్న భూములను శనివారం ఆయన పరిశీలించారు. రైతులతో సమావేశమై పరిహారం నిర్ణయించేందుకు చర్చించారు. ఉపకాలువల ఆవశ్యకతను వివరించారు. ఆయా ఉపకాలువల నిర్మాణంలో భాగంగా గుండారంలో సుమారు 44 ఎకరాలు, కల్లేపల్లిలో 42 ఎకరాలు, బేగంపేటలో 9 ఎకరాల భూములు అవసరమని పేర్కొన్నారు. పదుల ఎకరాల విస్తీర్ణంలో భూముల కోల్పోతున్నా వందలాది ఎకరాలకు కాలువల ద్వారా సాగునీరు అందించవచ్చని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా మెరుగైన పరిహారం ఇస్తామన్నారు. ఆయా గ్రామాల్లో రైతులు సూచించిన పరిహారంపై మరోసారి గ్రామసభలో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, సర్పంచి నర్సయ్య, ఎంపీటీసీ సభ్యులు గురువారెడ్డి, రాజయ్య, నాయకులు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

యువజన సంఘం సభ్యుల హరితహారం

బెజ్జంకి, న్యూస్‌టుడే: తోటపల్లి గ్రామంలో ప్రిన్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివారులోని ప్రభుత్వ, పలువురి రైతుల భూముల్లో సుమారు 2,800 వరకు నీలగిరి మొక్కలు నాటారు. చిరుజల్లులను సైతం లెక్క చేయకుండా సభ్యులు గుంతలు తీసి మొక్కలు నాటారు. అంతరించిపోతున్న అడవులను కాపాడుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో యువత పాత్ర కీలకమని, ప్రజలను చైతన్యపరుస్తూ విరివిగా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కవ్వంపల్లి శ్రీనివాస్, శంకర్‌బాబు, మహేష్, రాంచందర్, శంకర్, బాలయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సిద్దిపేట

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట అర్బన్: తెలంగాణ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ 2017-18 సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు సిద్దిపేటలోని న్యూ జనరేషన్ కళాశాల కో ఆర్డినేటర్ మురళి తెలిపారు. సెప్టెంబరు 4వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించ వచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 99510 37221 చరవాణిలో సంప్రదించాలన్నారు.

దిల్లీ తరలిన తెఐకాస ప్రతినిధులు

సిద్దిపేట టౌన్: తెఐకాస రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చలో దిల్లీ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట నుంచి ప్రతినిధులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెఐకాస జిల్లా జిల్లా ఛైర్మన్ బాపురావు, కోఛైర్మన్ శ్రీనివాస్, కోకన్వీనర్ శివ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిరసనకు అనుమతి ఇవ్వాలని ఈ నెల 21న దిల్లీలో జంత ర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై 22న జాతీయస్థాయి సదస్సు, దళితులపై దాడులు అరికట్టాలని 23వ తేదీన చేపట్టే మహాధర్నాలో పాల్గొంటామని తెలిపారు. మూడేన్నరేళ్లు ప్రజా సమస్యలు, ప్రజాస్వామిక హక్కులపై పలుమార్లు విన్నవించినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోగా అణచివేసే ప్రయత్నం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా అంశాలపై జాతీయస్థాయిలో చర్చ నిర్వహిస్తామన్నారు. ప్రతినిధులు వెంకటేశం, టి.శ్రీనివాస్, రాములు, సంజీవ్, స్వామి, కనకయ్య, వెంకటచారి, సాయి రెడ్డి, సతీశ్ తదితరులు ఉన్నారు.

జీవ ఎరువులతో అధిక దిగుబడులు

ఎల్లుపల్లి (సిద్దిపేట అర్బన్): జీవ ఎరువుల వినియోగంతో వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని, అధిక దిగుబడులు సాధించవచ్చని ఎంపీడీవో సమ్మిరెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామంలో రైతులకు అజోల్లా జీవ ఎరువును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక దిగుబడులకు రైతులు అధిక మొత్తంలో క్రిమి సంహారక మందులు వినియోగిస్తున్నారని, తద్వారా పంట దిగుబడి పెరుగుతున్నా క్రిమి సంహారక మందుల ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతోందన్నారు. జీవ ఎరువుల వినియోగించడంతో వాతావరణ కాలుష్యం నివారించడంతో పాటు పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు తప్పని సరిగా జీవ ఎరువులను వినియోగించాలని సూచించారు. అనంతరం పొలంలో జీవ ఎరువును చల్లారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాలక్రిష్ణారెడ్డి, అధ్యాపకురాలు అనూరాధ, నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వెంటనే కాస్మొటిక్ ఛార్జీలు చెల్లించాలి

సిద్దిపేట అర్బన్: వసతిగృహాల విద్యార్థులకు చెల్లించాల్సిన కాస్మొటిక్ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట శనివారం నిరసన చేపట్టారు. అనంతరం కార్యాలయంలో డీఆర్వో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాస్మొటిక్ ఛార్జీలు చెల్లించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకుల పాఠశాలల్లో అతిథి ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారని వెంటనే శాశ్వత ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం కావడంతో వసతి గృహాల్లో వైద్యులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సంఘం ప్రతినిధులు శ్రీకాంత్, భరత్, కార్తీక్, శ్రీకర్, ప్రణయ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

'పీఆర్ ఈఈ దూషించారు'

కలెక్టరేట్‌లో గుత్తేదారు ఫిర్యాదు

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేటలోని పీఆర్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఆ శాఖ ఈఈ రాజశేఖర్‌రెడ్డి తనను అసభ్య పదజాలంతో దూషించారని మర్కూక్ మండలానికి చెందిన ఓ గుత్తేదారు పాలనాధికారి కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గుత్తేదారు బిల్ల శ్యాంసుందర్ మాట్లాడుతూ... మర్కూక్ మండలం అంగడి కిష్టాపూర్ మధిర గణేశ్‌పల్లిలో తాను బీసీ సామాజిక భవనం స్లాబ్ వరకు నిర్మించానన్నారు. రూ.1.67 లక్షల బిల్లు రావాల్సి ఉండగా...అందుకు తనను 11 సార్లు తిప్పుకున్నారని, తీరా దస్త్రం సిద్ధం అయ్యాక శనివారం ఈఈ వద్దకు వెళితే... చెల్లింపులు చేయకపోగా ఎంబీ రికార్డు ఇచ్చేయ్ అంటూ మాటల్లో చెప్పలేని అసభ్య పదజాలంతో తనను అవమానించారని తెలిపారు. సదరు అధికారిపై చర్య తీసుకోవాలని కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఈఈ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ...బిల్లు వచ్చిందనీ, దస్త్రంలో సమస్య ఉండటంతో ఆగమన్నామనీ, అయినా పట్టించుకోకుండా తనపైనే సదరు గుత్తేదారు దురుసుగా మాట్లాడారని అన్నారు. తాను అసభ్యపదజాలం వాడలేదన్నారు.

నాణ్యత ఆధారంగా ధరలు

ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు వినియోగించాలి: జేసీ

రైతుబజారు ఆకస్మిక తనిఖీ

సిద్దిపేట, న్యూస్‌టుడే: రైతు బజారులో నాణ్యత ఆధారంగా ధరలు నిర్ణయించాలని సంయుక్త పాలనాధికారి పద్మాకర్ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట రైతుబజారును శనివారం ఉదయం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, వినియోగదారులతో మాట్లాడారు. కూరగాయలు, ఆకుకూరల నాణ్యత పరిగణనలోకి తీసుకొని అన్నదాతలతో సంప్రదింపులు జరిపి ధరలు నిర్ణయించాలన్నారు. మేలిరకానికి ఎక్కువ, నాసిరకానికి తక్కువ ధర ఉండేలా చూడాలన్నారు. దీని వల్ల రైతులు, వినియోగదారులకు మేలు జరుగుతుందన్నారు. కొన్ని చోట్ల తూకంలో తేడా ఉందని వినియోగదారులు జేసీ దృష్టికి తీసుకురాగా..అన్ని కాంటాలను పరిశీలించి స్టాంపింగ్, సీళ్లు వేయాలని తూనికలు, కొలతల జిల్లా అధికారి సుజాత్ అలీని ఆదేశించారు. త్వరలో కొత్త రైతు బజారు ప్రారంభం కానుందనీ, అక్కడ మాత్రం రైతులంతా ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు వినియోగించేలా చర్యలు చేపట్టాలని, ఈ మేరకు నోటీసులు జారీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు బజారులో రైతులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వర్షం పడితే చిత్తడిగా మారుతోందని, గుంతల్లో మొరం పోయించాలని సూచించారు. తాగునీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న కొత్త రైతు బజారు, సమీకృత మార్కెట్‌ను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. వారి వెంట మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి నాగేశ్వర శర్మ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రైతు బజారు ఎస్టేట్ అధికారి ప్రభాకర్, మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఏఈ మహేందర్ ఉన్నారు.



రైతుబజారులో రైతుతో మాట్లాడుతున్న సంయుక్త పాలనాధికారి

వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు వరం

గుర్రాలగొంది (చిన్నకోడూరు): గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు వరంగా భావించి సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి ఆంజనేయులు అన్నారు. మండల పరిధి గుర్రాలగొందిలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రసూనరెడ్డి, ప్రవీణ, రాజశ్వేర్ మాట్లాడుతూ. .గ్రామీణ ప్రాంతాల్లో కాలానుగుణంగా ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. శుద్ధినీటి వల్ల చాలా వరకు వ్యాధులు రావన్నారు. అనంతరం శిబిరంలో సాధారణ పరీక్షలతో పాటు దంత సమస్యలు ఉన్న వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మొత్తం 245 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లేశం, ఉప సర్పంచి శివయ్య, బాల వికాస సంస్థ డీపీ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

చోరీ కేసులో ఇద్దరి రిమాండ్

బంగారు, వెండి నగలు, ఆభరణాలు స్వాధీనం

సిద్దిపేట టౌన్: చోరీ కేసులో ఇద్దరిని రిమాండ్ చేసినట్లు సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి వెల్లడించారు. స్థానిక టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో శనివారం నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. సీఐ ఆంజనేయులుతో కలిసి సంబంధిత వివరాలను ఏసీపీ వెల్లడించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన బంగారి అనిల్, సిద్దిపేట మండలం లింగారెడ్డిపల్లి పరిధి ఇందిరమ్మ కాలనీకి చెందిన బెజగామ వినయ్‌కు సిద్దిపేటలోని భారత్ నగర్‌లో పరిచయం ఏర్పడింది. జల్సాలు, చెడు వ్యసనాలకు అలవాటుపడిన వారిద్దరు సులువుగా డబ్బు సంపాదించేందుకు చోరీలు చేయాలని నిర్ణయించుకున్నారు. పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఆరు నెలల కిందట లింగమూర్తి తన ఇంటికి తాళం వేసి వెళ్లగా.. ఇదే అదునుగా భావించిన వారిద్దరు పట్టపగలే చోరీకి పాల్పడ్డారు. ఇంటి తాళం ధ్వంసం చేసి బంగారు, వెండి నగలు, సామగ్రి అపహరించారు. ఈ సంఘటనపై అప్పట్లో ఠాణాలో కేసు నమోదైంది. శనివారం పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద అనిల్, వినయ్ అనుమానంగా సంచరిస్తూ పోలీసుల కంటపడ్డారు. అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టగా చోరీకి పాల్పడ్డట్లు అంగీకరించారు. ఈ మేరకు వారి వద్ద నుంచి ఆరు తులాల బంగారు, ఐదు తులాల వెండి ఆభరణాలు, సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ తరలించారు.

'అభివృద్ధి పేరిట కాలయాపన తగదు'

సిద్దిపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల పేరిట కాలయాపన చేయడం తగదని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొడుగు రఘు అన్నారు. సిద్దిపేటలో శనివారం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. పేదల పక్షపాతిగా నిలిచామన్నారు. స్వరాష్ట్రంలోని ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆలస్యంగా రుణాల మాఫీ చేస్తుండటంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఏకకాలంలో రుణాల మాఫీతో పాటు వడ్డీని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. జీఎస్టీపై తొలుత అంగీకరించిన ముఖ్యమంత్రి తరువాత కోర్టుకు వెళ్తామంటూ ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయొద్దన్నారు. నాయకులు దుర్గాచారి, గణేశ్, పోచమల్లు తదితరులు ఉన్నారు.

అవగాహనతో చదివితే ఉత్తమ మార్కులు సాధ్యం



పాఠశాలలో సరస్వతి మాత విగ్రహావిష్కరణ

మాటిండ్ల (చిన్నకోడూరు): ప్రతి అంశాన్ని విద్యార్థులు బట్టీ పద్ధతిలో కాకుండా అవగాహనతో చదివితే ఉత్తమ మార్కులు సాధించవచ్చని విశ్రాంత ప్రొఫెసర్ లక్ష్మిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి మాటిండ్ల ఆర్‌డీఎఫ్ పాఠశాలలో బొమ్మల బాలయ్య స్మారక ట్రస్టు-లక్ష్మిదేవిపల్లి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన సరస్వతి మాత విగ్రహాన్ని లక్ష్మిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణుమూర్తి కలిసి ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో రెడ్డి ల్యాబ్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని కులకర్ణి, విశాల్‌లు అందించిన ఆర్థిక సాయంతో పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో విగ్రహ దాతలు ఈశ్వర్, పరమేశ్వర్, స్రవంతి, స్వాతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శేరుపల్లిలో భక్తుల సందడి

చిన్నకోడూరు: మండల పరిధి శేరుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వీరాంజనేయుడికి అర్చకులు రాఘవేంద్ర శర్మ చందనాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని ప్రజలతో పాటు, మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

వసతుల సద్వినియోగం

సిద్దిపేట టౌన్: ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా వసతులను సద్వినియోగం చేసుకొని రాణించాలని తెరాసవి జిల్లా సమన్వయకర్త మెరుగు మహేశ్ అన్నారు. అర్బన్ మండలం లింగారెడ్డిపల్లిలోని సెయింట్ మేరీ కళాశాలలో తెరాసవి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి బాపూలే గురుకల పాఠశాలలో భోజనం, తరగతుల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

EDUCATION

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. 94947 29074.

LAND FOR SALE

5 ఎకరముల భూమి అమ్మబడును. (కమర్షియల్) ఉద్దమర్రి గ్రామం, శామీర్‌పేట్ మం॥ మేడ్చల్ జిల్లా, క్లియర్ టైటిల్. సంప్ర॥ 9666725559/ 9032591865

TOURS & TRAVELS

ఇండియన్ టూర్స్ & ట్రావెల్స్ గుజరాత్ 4 జ్యోతిర్లింగాల యాత్ర రూ॥ 18500/-, శ్రీలంక రామాయణ యాత్ర రూ॥ 42,000/-, టూర్ మొత్తం అన్ని వసతులతో ✆ 9963984131/ 8790006131

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/- per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

మంచి కండీషన్‌లో ఉన్న Scorpio Vehicle 2013 Modal (White) Central locking అమ్మకానికి కలదు. ✆ 9490975251.

BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

రూ 25,000 పెట్టుబడితో మంచి సంపాదన గల ప్రు॥ కొరియర్ కంపెనీని మీఏరియాలో నడుపుటకు ఫ్రాంచైజీకి ఆహ్వానం. HYD ✆ 7416910457, www.kitecouriers.in

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

అత్యంత ఆదరణపొంది 31-8-17న ముగియనున్న LIC పాలసీ. 6 రకముల బెనిఫిట్స్, తక్కువ రేటు ఎక్కువ ఇన్సురెన్స్, M.B.తో మళ్ళీ పొందలేని ఆఫర్ కుటుంబ సభ్యులందరికి అనువైనది తప్పక నేడే సంప్ర ✆ 9494611640

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

COMPUTER

SOFTWARE

Get Your School App To Manage Attendance, Marks And SMS Reports From Your Mobile@4999/- only. For Details & Demo Call: 9573811540

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

SSC/ Inter Pass or Fail join direct Degree 10th/ Inter one sitting. all PG Courses yearwise ✆ 9966412748/ 9848389369.

SCHOOLS & COLLEGES

కార్పొరేట్ స్కూల్ స్థాపించుటకు సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలోని ముఖ్యపట్టణాల నందు బిల్డింగ్ రెంట్‌కు కావాలి ప్రభుత్వ గుర్తింపు పొంది నడపబడుతున్నా స్కూల్స్ ఉన్నా, వాటిని కొనగలుగుతాము బిల్డింగ్స్ మాత్రం రెంట్‌కు తిసుకుంటాం. సంప్ర॥ ✆ 9133306715/ 9110750287.

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

DISTANCE EDUCATION

BA Bcom BSC MA Mcom Msc MBA MCA Msw Blisc Mlisc DCA PGDCA Ct Kcns Distance Edu. Sangareddy. ✆ 9603937005

PROFESSIONAL SERVICES

ASTROLOGY

క్రొత్తఇంటి ప్లానులు + స్టీల్‌డిజైన్+ ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్-ప్రకాష్ గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు ✆ 7702013145

PEOPLE CARE

OLD AGE HOME

Susheel Foundation Oldage Home. Homely Atmosphere Personal & Medical Care, Veg Food, @ Madinaguda, Miyapur ✆ 9030008981, 9030217194

ప్రేరణ ఓల్డేజ్‌హోమ్ & హోమ్‌కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన పడ్డవారికి 24గం॥ మీ ఇంటి వద్దనే సేవలు. చేయుటకు నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 9848432559/ 7658930880

REAL ESTATE

FLAT FOR SALE

Pragathinagar Opp: JNTU 2 BHK Ultra Deluxe Flats 1040 (SFT), N/W/F with Car Park, Manjeera. Ready to Occupy ✆ 9866103020

Manikonda 2BHK Furnished Dlx Flat 1280sft 5th Floor East Facing 2500/-sft 4yr Old Applied For Brs Negotiable. ✆ 9000444300, 9951778128

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ప్లాట్స్ కలవు. ✆ 93930 64363

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

HOUSE FOR SALE

Turkayamjal 2BHK Deluxe Indp. House west facing G+1 for sale at "Ragannaguda" 100% vastu, peace full locality ✆ 9010464646.

Sainikpuri Manik sai Enclave, 4BHK, 160 Sqyds,N/F, G+1/ Duplex, 2400 Sft, 89 Lakhs Nego. G/F @ 75 Lakhs. Ph: 9491031612/7893900800.

New Nagole Road No. 2, Near Saibaba Temple, Walkable Distance From More Supermarket Snehapuri, 250 Sq G+1, West Face, 20 Years Old Building, Road Facing 30X75, Rent Yielding 20 K, Price: 1.18C. No Brokers, Genuine Buyers Contact: 9133764042.

House For Sale at Welcome Board Auto Nagar on 270 Sq.Yards on Main Road ✆ 9441230351/ 9700009473

LAND FOR SALE

5 Acar Land for Sale Each Acar Rs. 16 Lakhs near Shameerpet (Mandal) Medchal. 25KM From Sec-bad ✆ 9908035177/ 8008855522

సికింద్రాబాద్ జూబ్లి బస్టాండు నుండి 15 కి.మీ. దూరంలో కరీంనగర్ హైవేకు ఆనుకొని మజీద్‌పూర్ చౌరస్తా మేడ్చల్ క్రాస్ దగ్గర 23 ఎకరముల భూమి అమ్మకానికి కలదు. Cell: 9866122639, 8247369929.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

శామీర్‌పేట కరీంనగర్ హైవే Facing ORR దగ్గరలో HMDA Approved Layout L.P.No 05/LoPlg/HMDA/ 2017, Nalsar, BITS కి దగ్గరలో గే॥కమ్యూనిటీ మరియు అన్ని Dev.తో 120, 200, 400 గ॥ల ప్లాట్లు Bank Loan Facility సంప్ర: 9908017659.

హయత్‌నగర్ తుర్కాన్‌పేట్ (గ్రీన్‌సిటి, మల్కాపూర్, చౌటుప్పల్, బాటసింగారం, అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడ, పెద్దఅంబర్‌పేట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మ/ కొనబడును ✆ 9885554302

రంజోల్ Agies Gaspump ఎదురుగా జహీరాబాద్‌లో 213 Sqyds P.No. 55, 56 మెయిన్‌రోడ్డుపై క్లియర్ టైటిల్‌తో ప్లాట్ అమ్మకం ✆ 9493387288

రుద్రారం, తోషిబా కంపెనీ ప్రక్కన I.I.T & గీతం యూనివర్సిటి దగ్గర (P.T.C) మండల్‌లో గల ప్లాట్లు అమ్మబడును. 3000 ధర. 9440063363

ప్లాట్లు & ఇండ్లు అమ్మబడును & కొనబడును. సంగారెడ్డి 'X' రోడ్ & Others పవనపుత్ర రియల్ ఎస్టేట్ 9440063363, 9704152707 G.V.భాస్కర్

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049.

రాజమండ్రి దగ్గర పాలచర్ల SVL లే-అవుట్‌లో W/F 2 స్థలాలు 300 చ॥గ॥లు & కోలమూరు-రాయుడుపాకలు రోడ్‌లో N/F 318 చ॥గ॥లు స్థలం అమ్మబడును. ✆ 97047 67610.

చేగుంట – తూప్రాన్‌కు మధ్యలో నేషనల్ హైవేకు దగ్గరలో 242 గజాల ప్లాట్లు అతితక్కువ ధరకే అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆: 7780367642.

సంగారెడ్డి మెయిన్‌రోడ్ ITI "X" రోడ్‌లో కమర్షియల్ కాంప్లెక్స్, షాపింగ్‌మాల్స్‌కు, హాస్పటల్స్‌కు అనువైన 1080 గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. 9948764567

LEASE / RENT

Somajiguda Main-Road Total 250 Sft, S/F, Commercial Off., Space, Part of 125 Sft with Partician for Rent-P.M 5000/ 2 Mon- Advc., ✆ 9246584224

WANTED

శిరీషా ఎస్టేట్స్, పోతిరెడ్డిపల్లిలో ప్లాట్స్/ సంగారెడ్డిలో అపార్ట్‌మెంట్ అమ్మకానికి ఉంటే మాకు తెలియచేయండి. ✆ 9492094754

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766

LEASE / SALE

12 Acres Agri Land with 5 Acres Mango Garden for Lease. Fencing, Bore, Drip, Maali Room, Goushala with Two Cows at Dakur Village near Jogipeta Contact: ✆ 9490118870/ 8008572358.

JOBS

Wanted: CNC Lathe And Milling Operators Exp 1-5 Yrs and CNC Programmer Cum Supervisor 10-12 Yrs Ex. Pashamylaram ✆ 9908367664

Urg Req BDM-2, Prod Demons-2, ITI Technician-2 Receptionist-1 For Top Notch Co. Att Sal Pac+ Inc. Good Comm Skills Cont: 9849999901.

Wanted Sales Executives for Marketing of Detergent Cake, Detergent Powder, Dish Wash & Tea Powder. Experienced & Interested Candidates Cont: 9963721120, 9849662864

Wanted ITI Fitter with 6-7 years experience in Press Tools. M: 8555063753 Area: Jeedimetla, Hyd

Wanted Computer Operators with High Speed Typing 40 WPM Soft Tech Solutions Sangareddy. ✆ 9603041000, 8328367470

I.T.C లో సిగరెట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు సంగారెడ్డి పరిసర ప్రాంతంలో గలవారు కావలెను జీతం: Rs.10,000 కు పైన Cont: 9908075486, 9652220044

వికలాంగులకు మాత్రమే రండి కోర్స్ పూర్తిచేయ్యండి జాబ్‌లో వెళ్ళండి. వయస్సు; 18-35.Qly; Ssc ఆపై @Grow. Dr.Reddy Foundation, సిక్రింద్రాబాద్ ✆ 9000714503/ 9177787042

సిద్దిపేటలో సిగరేట్ సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులు సంప్రదించగలరు జీతం 10వేలు Ph: 9849145428, 9849690603.

సంగారెడ్డి విద్యానగర్‌లో గల రమ్య బ్యూటీషియన్ నందు పనిచేయుటకు బ్యూటీపార్లర్ స్త్రీ కావలెను. Cont: 9493938292

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (Males). ఎటువంటి పీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కల ITI ఫిట్టర్స్/ వెల్డర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. PF + ESI + వసతి + Food ✆ 9666578684

సంగారెడ్డి I.T.I దగ్గర అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు (భార్య-భర్తలు) 25-40 సం॥లోపు ఇంట్లో వంట చేయుటకు వెంటనే కావలెను 7893372992.

శ్రీపద్మవతి ఫైనాన్స్ చందానగర్‌లో పనిచేయుటకు టాలీ, అకౌంట్స్ టెలికాలర్ కావలెను. Cont: 9133336711, 9133336719.

సోనాలిక ట్రాక్టర్స్ వారి రాయల్ ట్రాక్టర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ మేనేజర్‌లు, సేల్స్ ఆఫీసర్‌లు, మెకానిక్స్, రిసెప్షనిస్ట్, అకౌంటెంట్స్ కావలెను. విద్యార్హత అర్హతలకు పరిమితి లేదు వెంటనే సంప్రదించగలరు. 8978234568.

పూణేలోని తెలుగు వారి వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్, ఆయాలు కావలెను. ఆకర్షణీయ జీతం, భోజన వసతి కల్పించబడును. 9960115367.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంచైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంచైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

సదాశివపేటలో అగ్రికల్చర్ పనిచేయుటకు భార్యభర్తలు (4 కుటుంబాలు) కావలెను. సంవత్సరానికి Rs: 1,20,000/- ఉచిత వసతి కలదు. ✆ 9502073224/ 9440845018

వికలాంగులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ cont; ✆ 7331103924/9100385290

MARKETING / SALES

Wanted Marketing Executives For A Reputed Photo Album Printing Digital Press Medak, Siddipet Candidates Prefer 2 Wheeler Must. ✆ 8977077736/ 9100235553

ACCOUNTING

Wanted Sales&Accountants Executives @ Varun Moters (p) Ltd, Narayankhed &jogpet ✆ contact;9160103828

ENGINEERING

A Rep. Engg. Co In Kompally, Urg Req. Telecallers/ Drivers/ Security Guards/ Welders/ Fabricators/ Electricians/ Helpers/ Supervisors Ph.no: 7675989922, 7675989924, 7675989925.

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

11/9/17 కావేరీ పుష్కర యాత్రలో కలిపి దక్షిణదేశయాత్ర, భవాని, శ్రీరంగం, అరుణాచలం, కన్యాకుమారి, రామేశ్వరం, తిరుపతి 11 రో॥, 25 యా॥ రూ. 12500/- భాస్కరరావు 9848486847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట అర్బన్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలో 12 సంవత్సరాల అనుభవం ఉన్నవారు అర్హులని తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మండల విద్యాధికారి ద్వారా, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఆయా ప్రధానోపాధ్యాయుల ద్వారా, ప్రధానోపాధ్యాయులైతే నేరుగా జిల్లా విద్యాధికారి ధ్రువీకరించిన పత్రంతో ఈనెల 24 లోపు దరఖాస్తులు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకోవాలి: డీఈఓ

సిద్దిపేట అర్బన్: సర్వశిక్ష అభియాన్ ద్వారా ఆర్థిక సాయానికి మదర్సాలు ఈనెల 24తేదీలోపు విద్యార్థులు, విద్యా వలంటీర్ల పూర్తి సమాచారంతో జిల్లా విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. సిద్దిపేటలో శనివారం ఆయన మాట్లాడుతూ.. టీఎస్ సొసైటీలో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ విద్యా సంవత్సరంలో యూ-డీఐఎస్ఈ కోడ్ పొందినవి మాత్రమే సాయానికి అర్హత కలిగి ఉన్నాయన్నారు.

నకిలీ నోట్ల పేరుతో నగదు అపహరణ

నర్సాపూర్‌రూరల్: నకిలీ నోట్లు ఉన్నాయి... లెక్కించి ఇస్తామని చెప్పి డబ్బులు ఎత్తుకెళ్లిన సంఘటన నర్సాపూర్‌లో జరిగింది. బాధితురాలి వివరాల ప్రకారం... శివ్వంపేట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన నిమ్మల భాగ్యమ్మ తన అక్క నర్సమ్మతో కలిసి శనివారం మధ్యాహ్నం నర్సాపూర్ ఎస్‌బీఐ బ్యాంకుకు వచ్చారు. రూ. 23 వేలు డ్రా చేశారు. వాటిని లెక్కిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి అవి నకిలీవని, లెక్కించి ఇస్తామని చేతిలో నుంచి డబ్బులు తీసుకున్నారు. అందులోనుంచి రూ. 9500 తీసుకుని పరుగు తీశారు. డబ్బులు ఎందుకు తీసుకువెళుతున్నారంటూ భాగ్యమ్మ వారి వెనకే పరుగు పెట్టింది. అంతలోనే వారు ద్విచక్రవాహనంపై వెళ్లిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రాంమోహన్ తెలిపారు.

జానపదం.. శాస్త్రీయ నృత్యం

చదువు.. సాంస్కృతికంలో రాణింపు

అనతికాలంలోనే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

పోతారం(ఎస్) జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఘనత



రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో విద్యార్థుల నృత్యం

న్యూస్‌టుడే, హుస్నాబాద్ గ్రామీణం

హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక రంగంలో రాణిస్తున్నారు. వాటిపై ఆసక్తి, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చక్కని ప్రతిభ చాటుతున్నారు. జానపదంతో పాటు శాస్త్రీయ నృత్యాలను అలవోకగా చేస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. అనతి కాలంలో ఆరితేరిన వీరు అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. వచ్చేనెల 24 నుంచి దిల్లీలో జరిగే అంతర్జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీలకు ఎంపికైన విద్యార్థులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొత్తం 115 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 15 మంది బాలికలకు సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అంటే చాలా ఇష్టం. వారి ఆసక్తిని గమనించిన ఉపాధ్యాయురాలు స్వరూపరాణి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రతి రోజూ తరగతులకు హాజరవుతూనే విరామ సమయంలో ఆమె శిక్షణలో రెండేళ్లుగా నృత్యాలు నేర్చుకుంటున్నారు. జూనియర్, సీనియర్ చొప్పున రెండు బృందాలుగా ఏర్పడ్డారు. వివిధ చోట్ల ప్రదర్శనలతో చక్కని ప్రతిభ చాటుతున్నారు.



ఆర్డీవో నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు (పాతచిత్రం)

పలువురి ప్రోత్సాహం

సాంస్కృతిక ప్రదర్శనల్లో రాణిస్తున్న ఈ విద్యార్థుల ప్రతిభను గుర్తించిన పలువురు ప్రోత్సహిస్తున్నారు. ప్రదర్శనలో పాల్గొనేందుకు అవసరమైన కాస్ట్యూమ్స్‌ను కొనుగోలు చేసేందుకు సాయం అందించారు. వారి ప్రతిభను మెచ్చుకున్న స్థానిక శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్ రూ.25 వేలు అందించారు. ఎంపీటీసీ సభ్యురాలు ఆలేటి అరవింద రూ.15వేలు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీందర్ రూ.1500 అందించారు. ఈ సహాయంతో నృత్య ప్రదర్శనకు కావల్సిన దుస్తులు, ఇతర సామగ్రి కొనుగోలు చేశారు.

ప్రదర్శనలు, సాధించిన బహుమతులు

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు, స్వాతంత్ర్య దినోత్సవం, వార్షికోత్సవాలతో పాటు అనేక పోటీల్లో ఈవిద్యార్థులు పాల్గొన్నారు. నృత్యంతో అందరితో శభాష్ అనిపించుకున్నారు. భద్రాచలంలో జరిగిన రాష్ట్రస్థాయి బాలోత్సవ్‌లో జూనియర్, సీనియర్ రెండు విభాగాల్లోనూ పాల్గొన్నారు. జూనియర్స్‌లో ద్వితీయ, సీనియర్స్‌లో ప్రథమ బహుమతి సాధించారు. పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి అందుకున్నారు. ఇక హుస్నాబాద్, కోహెడ మండలాల్లో జరిగిన అనేక కార్యక్రమాల్లో తమ నృత్యంతో అందరినీ అలరించారు. ఈ ఏడాది తిరుపతిలో జరిగిన జాతీయ సాంస్కృతిక వారోత్సవాల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలు వచ్చే నెల 24వ తేదీ నుంచి దిల్లీలో జరగనున్నాయి.

అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి

- కత్తి స్వరూపారాణి, ఉపాధ్యాయురాలు



విద్యార్థుల్లో మంచి నైపుణ్యాలు ఉన్నాయి. వాటిని గుర్తించి తగిన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తున్నాం. ఒకసారి చెబితే చాలు అందిపుచ్చుకుంటున్నారు. వారిని చదువుతో పాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ఉపాధ్యాయులు, గ్రామస్థులు సహకరిస్తున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొనడం ద్వారా పిల్లల్లో ఉన్న భయం పోతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలు తిరగడం వల్ల అక్కడి భాష, సంస్కృతి, సంప్రదాయాలు తెలుస్తాయి. విజ్ఞానం లభిస్తుంది. తగిన గుర్తింపు లభించడంతో పాటు భవిష్యత్తులో వీరికి ఉపకార వేతనాలు వచ్చే అవకాశం ఉంది. అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషం. అక్కడ కూడా గెలుస్తారనే నమ్మకం ఉంది.



చాలా సంతోషంగా ఉంది

- చిలివేరి ఐశ్వర్య, 10వ తరగతి

పాఠశాల తరపున వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్నాం. తిరుపతి, భద్రాచలం, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్‌లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నాం. తిరుపతిలో జాతీయ స్థాయి పోటీల్లో బహుమతి అందుకోవడమే కాకుండా అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యాము.

దిల్లీలో గెలుస్తామనే నమ్మకం ఉంది

- బొల్లి శివరత్న, 10వ తరగతి



సాంస్కృతిక పోటీల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తున్నాం. తద్వారా అక్కడ అనేక మంది గొప్ప వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతున్నాయి. అక్కడి ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, వేషధారణ గురించి తెలుస్తోంది. దిల్లీలో జరిగే పోటీల్లోనూ గెలుస్తామనే నమ్మకం కల్గింది.



విమానంలో తీసుకెళ్తామన్నారు

- మెడవేని శ్రీజ, 6వ తరగతి

జాతీయ స్థాయి పోటీల్లో మా ప్రదర్శన చూసి అక్కడ అందరూ మెచ్చుకున్నారు. మాకు ద్వితీయ బహుమతి వచ్చింది. పోటీల్లో పాల్గొనేందుకు మమ్మల్ని విమానంలో తీసుకెళ్తామని మా టీచర్ చెప్పింది. దీంతో విమానం ఎక్కబోతున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలకు వెళ్లడం ద్వారా అక్కడి ప్రదేశాలను చూసే అవకాశం లభిస్తోంది.

మంచి గుర్తింపు లభిస్తోంది

- భైరి అనూష, 10వ తరగతి



సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా మాకు మంచి గుర్తింపు లభిస్తోంది. బయట వాతావరణం తెలుసుకునే అవకాశం ఉంది. మా మేడమ్ జానపదాలు, నృత్యాలు నేర్పిస్తూ మమ్మల్ని ఇతోధికంగా ప్రోత్సహిస్తున్నారు. భీంగల్‌కు చెందిన కృష్ణశాస్త్రి వద్ద కూచిపూడి నృత్యం నేర్పించారు. ఈ పోటీల్లో పాల్గొంటున్నందుకు చాలా ఆనందంగా ఉంది. జీవితంలో మరిచిపోలేం.

ప్రతి రైతుకు రాయితీపై విత్తనాలు

గజ్వేల్‌గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి రైతు రాయితీపై కూరగాయల విత్తనాలు అందించేలా సిద్దిపేట జిల్లాకు రూ.కోటి నిధులు మంజూరు చేశామని ఉద్యానశాఖ కమిషనర్ వెంకటరామిరెడ్డి అన్నారు. రాజీవ్‌రహదారిపై ప్రజ్ఞాపూర్ వద్ద ఇటీవల ఏర్పాటుచేసిన రైతు మార్కెట్‌ను శనివారం ఆయన సందర్శించారు. అక్కడి రైతులు, వ్యాపారుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసిన కూరగాయలే ఈ మార్కెట్‌లో అమ్ముకోవాలని సూచించారు. రైతుల కోసం ఇక్కడ విశ్రాంతి భవనం నిర్మించే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రతి రైతుకు బిందు సేద్యం పరికరాలను రాయితీపై అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి రామలక్ష్మి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకట రాహుల్ ఉన్నారు.



మహిళా రైతుతో మాట్లాడుతున్న ఉద్యానశాఖ కమిషనర్

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

ప్రతాప్‌రెడ్డి ధ్వజం

గజ్వేల్: రైతులకు బ్యాంకుల్లో ఉన్న రూ.లక్ష లోపు పంట రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ మాట తప్పి రైతులను మోసం చేస్తున్నారని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి అన్నారు. పంట రణాలు తీర్చాలని బ్యాంకుల నుంచి తాఖీదులు అందుకున్న గజ్వేల్ మండలం అక్కారం రైతులతో శనివారం ఆయన మాట్లాడారు. రైతులకు తాఖీదులు పంపటం వారిని అవమానపరిచినట్లే అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల ప్రణాళికలో తెరాస ప్రభుత్వం చెప్పిందని, మూడేళ్ల పాలన తర్వాత ఇప్పుడు తాఖీదులు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. చాలామంది రైతులు పంట రుణాలకు వడ్డీలు కట్టలేక అప్పులపాలవుతున్నారన్నారు. ప్రధాన మంత్రి ఫసల్‌బీమా పథకం అమలులో కూడా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. వడగండ్ల బాధితులతో పాటు రెండేళ్ల క్రితం కరవు తాలూకు పెట్టుబడి రాయితీని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తాఖీదులు ఇచ్చిన ప్రతి రైతు బాకీలు పరిశీలించి భేషరతుగా మాఫీ చేయాలన్నారు. లేనిపక్షంలో రెండు రోజుల తర్వాత బాధిత రైతులతో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

అన్నదాత ఎదగాలని.. ఆర్థికంగా మెరవాలని

(మొదటిపేజీ తరువాయి) జరుగుతోంది. గతేడాది నుంచి దీనిని అమలు చేస్తున్నారు. విత్తన సంస్థలతో ముందుగానే మాట్లాడి ఆ మేరకు ఇక్కడ పంటలు వేస్తున్నారు. గత ఖరీఫ్‌లో ఈ రెండు గ్రామాల్లోనూ సోయా సాగు చేయగా... ప్రస్తుతం మొక్కజొన్న, సోయా, కంది, వరి పంటలు వేశారు. కేవలం సాగుకే పరిమితం కాకుండా పశుపోషణా చేపట్టాలనే ఉద్దేశంతో ఇంటికో పాడిగేదె లేదా ఆవును ఇచ్చారు. ఇంటికో పది కోళ్లనూ పంపిణీ చేశారు. ఇలా పంటలతో పాటుగా రైతుకు ఇతరత్రా రూపాల్లో ఆదాయం వచ్చేలా చూస్తున్నారు. ఇలా గ్రామాభివృద్ధి కమిటీ నిర్ణయాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. దత్తత గ్రామాలను యావత్తూ దేశానికే ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో సీఎం సమష్టి సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పలు మార్లు గ్రామ ప్రజలతో సమావేశమై ఉమ్మడి సాగు వల్ల కలిగే మేలుపై అవగాహన కల్పించారు. భూమి లేని వారికి ట్రాక్టర్లు ఇచ్చి, అన్ని భూములకూ బిందుసేద్యం పరికరాలు సమకూర్చారు.

గతంలోనూ... 1998లో నంగునూరులో ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా బావులు తవ్వించారు. ఈ నీటిని దాదాపు 230మంది రైతులు వాడుకునేలా వారిలో చైతన్యం తెచ్చారు. దాని ప్రకారం కొన్నాళ్లపాటు ఇలాగే నీటిని సాగుకు వాడుకుని రైతులు ప్రయోజనం పొందారు. ఇప్పటికీ ఈ బావులను ఇక్కడి రైతులు ఉపయోగిస్తున్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన కేసీఆర్ ఎర్రవల్లిలో వ్యవసాయ క్షేత్రాన్ని అభివృద్ధి చేసి తీరిక దొరికినప్పుడల్లా ఇక్కడికి వచ్చి పంటల సాగులో నిమగ్నమవుతుంటారు. అన్నదాతలు కష్టాలు తీర్చేందుకు అనుసరించాల్సిన విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తూనే...మరోవైపు దత్తత గ్రామాలను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. కేవలం పంటల సాగుపైనే ఆధారపడకుండా వ్యవసాయనుబంధ అంశాలపైనా దృష్టిపెట్టి ప్రతి రైతూ కోళ్ల పెంపకం, పశుపోషణ చేపట్టి ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవాలనేది సీఎం ఆలోచన. అందుకు తగినట్లుగానే దత్తత గ్రామాల ప్రజలు దీనిని ఆచరిస్తున్నారు.

చినుకు రాలి.. పుడమి పులకరించి.!

రోజంతా ముసురు

(సిద్దిపేట): ఎడతెరపి లేకుండా కురిసిన వానతో జిల్లా పులకరించింది. రోజంతా ముసురు పట్టుకోవడంతో పలు ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. జిల్లాలోని హుస్నాబాద్ మండలంలో అత్యధికంగా 4.25 సెం.మీ వర్షపాతం నమోదైంది. మరో ఆరు మండలాల్లో వరుణుడి జోరు కనిపించింది. దుబ్బాక, కొండపాక, తొగుట, జగదేవ్‌పూర్, కోహెడ, చేర్యాల మండలాల్లోని పలు గ్రామాల్లో పంటపొలాలకు మేలు చేకూర్చేలా చినుకులు పడ్డాయి. పత్తితోపాటు వరి పంటకు మేలు చేకూర్చినట్లైంది. మరోవైపు హరితహారంలో భాగంగా జిల్లాలో నాటిన మొక్కలకు జీవం పోసేలా వర్షం కురిసింది. జిల్లాలోని తిమ్మారెడ్డిపల్లిలో 39.8 మి.మీ, హబ్సీపూర్-39.5 మి.మీ, రామారం-31.8 మి.మీ, రాంపూర్-31.8 మి.మీ, వెంకటాపూర్-27.8 మి.మీ, పల్లెపహాడ్-24.0 మి.మీ, జగదేవ్‌పూర్-21.0 మి.మీ, శనిగరం-20.5 మి.మీ, చిట్యాల-20.3 మి.మీ, బెజగామ-17.3 మి.మీ, కొడకండ్ల-11.5 మి.మీ మేర వర్షపాతం నమోదైంది.

వాణి వినిపిస్తే.. సాయం ఉచితం

ఫోన్ కొట్టు పరిష్కారం పట్టు ● ప్రభుత్వ శాఖల ఉచిత సేవా నంబర్లివీ

న్యూస్‌టుడే, మనూరు

సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే సామాన్యులకు ఇబ్బందికరమే.! మారుమూల గ్రామాల్లో ఉన్న సమస్యలను మండల, జిల్లా కేంద్రాలకు వచ్చి అధికారులకు విన్నవించడం వ్యయప్రయాసలతో కూడిన పనే. ప్రజల సమస్యలను నేరుగా వినిపించేందుకు ప్రభుత్వం టోల్‌ఫ్రీ నంబర్లను ప్రవేశపెట్టింది. పైసా ఖర్చు లేకుండా ఫోన్ ద్వారా సమస్యను విన్నవించవచ్చు. పరిష్కారం పొందవచ్చు. ప్రభుత్వ శాఖలతో ప్రతి నిత్యం ఏదో ఒక అవసరం ఉంటుంది. ఆయా శాఖలు అందించే సేవలు పొందడానికి ఎలా ముందుకు వెళ్లాలన్న సందేహాలు సహజం. ఈ నేపథ్యంలో టోల్ ఫ్రీ నంబర్లు ఎంతో దోహదపడతాయి. ఈ టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేస్తే అవసరమైన సమాచారం అందుతుంది. వివిధ అంశాలకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి తెలుసుకుందాం. సమయంతో పని లేకుండా 24 గంటలూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.



బేటీ బచావో...బేటీ పడావో

ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ 2015లో జనవరి 22న బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలికల చదువు, ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజనను ప్రారంభించింది. ఆ పథకం గురించి తపాలా కార్యాలయంలో ఖాతా విధానం గురించి పథకం గురించి 18001801072లో సంప్రదించవచ్చు.



ఉపాధి హామీలో సందేహాలా?

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ స్థాయిలో నిత్యం ప్రజలకు సంబంధం కలిగిన పథకం. దీనికి సంబంధించి సకాలంలో పనులు కల్పించకున్నా.. కూలి సక్రమంగా అందకపోయినా, వేతనాల్లో తేడా వచ్చినా తక్షణమే ఫిర్యాదు చేసేందుకు 18002001001 నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు అధికారులు స్పందిస్తారు. దీంతోపాటు వికలాంగుల పింఛన్‌కు సంబంధించిన సదరం ధ్రువీకరణ పత్రాలు, మహిళా సంఘాలకు సంబంధించిన ఆమ్‌ఆద్మీ బీమా, అభయ హస్తం పాలసీదారులు మృతిచెందినప్పుడు తక్షణ సమచారం కోసం ఈ నంబర్‌ను అందుబాటులో ఉంచారు.

వన్యప్రాణుల సంరక్షణకు

వన్యప్రాణులను కాపాడేందుకు 18004250058 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశారు. వన్యప్రాణులను ఎవరైనా చంపినా, చంపడం కోసం విద్యుత్తు తీగలు అమర్చడం, వేటాడటం వంటివి చేస్తే వాటి సంరక్షణకు దీనిని ఏర్పాటు చేశారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించి చర్యలు చేపడతారు.

మీసేవ కేంద్రాలు పని చేయకుంటే

మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీసేవ కేంద్రాలు సక్రమంగా పని చేయకుంటే 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. నయాపైసా ఖర్చు ఉండదు. మీసేవ కేంద్ర నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే, దరఖాస్తులు చేసుకున్న ధ్రువపత్రాలు నిర్ణీత సమయంలో ఇవ్వకపోవడం వంటివి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు.



ఓటర్ గుర్తింపు పత్రం కోసం

పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఎంతో ముఖ్యం ఓటరుగా నమోదు తెలుసుకోవడానికి 1950 టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేశారు. కొత్త ఓటరుగా ఎలా నమోదు చేసుకోవాలి. జాబితాలో సవరణలు, ఓటరు గుర్తింపునకు ఆధార్ పత్రం అనుసంధానంపై సందేహాలను నివృత్తి చేస్తారు.

విద్యాశాఖలో సందేహాల కోసం

విద్యా శాఖకు సంబంధించి సందేహాలను నివృత్తి కోసం 18004257462 ఈ టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పాఠశాలల్లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే, మధ్యాహ్న భోజనం సరిగా లేకపోయినా యువకులు, తల్లిదండ్రులు స్పందించి ఫోన్ చేస్తే చాలు తక్షణం అధికారులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు చేపడతారు.

పాస్‌పోర్టు కోసం

విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తప్పనిసరి. దీనికి దరఖాస్తు పోలీసు విచారణ. తత్కాల్ సేవలు తదితర వివరాల గురించి తెలుసుకోవడానికి 18002581800 టోల్ ఫ్రీ నంబర్‌లో తెలుసుకోవచ్చు.

బాలల నేస్తంకు

బాలబాలికల రక్షణ కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ కింద 1098 సంఖ్యను కేటాంచారు. బాలికల సంరక్షణ, గ్రామాల్లో బాల్య వివాహాలు నిర్మూలనకు 1098 నంబరు ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలను అరికట్టాలని ఫోన్ చేస్తే చాలు సంబంధిత అధికారులు అక్కడికి చేరుకొని తగిన చర్యలు చేపడతారు. మాయమాటలు చెప్పి పిల్లలను అపహరించే ఈ రోజుల్లో ఆపదలో ఉన్న బాలల రక్షణ కోసం ఈ సంఖ్య 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఈ సంఖ్య జిల్లా పాలనాధికారి ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

పోలీసు, అగ్నిమాపకంకు సమాచారం

గొడవలు జరిగినప్పుడు, రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటే 100 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే సంబంధిత పోలీసులు అక్కడికి వాలుతారు. అగ్నిప్రమాదం జరిగితే వెంటనే 101 నంబర్‌కు ఫోన్ చేయాలి.

ఆధార్ కోసం



ప్రస్తుతం ఆధార్ కార్డు లేనిదే ఏ పని జరగట్లేదు. ఆధార్ లేని వారు దానిని పొందడానికి సరైన వివరాలు తెలుసుకోవడానికి ఉచితంగా 18001801947కు ఫోన్ చేయవచ్చు.

బస్సుల సమస్యలు ఉంటే

మీ ప్రాంతంలో బస్సులు సమయానికి రాకపోతే, ఇంకా ఏవైనా బస్సులలో ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం కల్పించిన 18002004599 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటారు. మీ ప్రాంతంలో బస్సు సమస్యలు తీరుతాయి. ఇవే కాక ఆరోగ్యానికి సంబంధించి 102, 104, 108 నంబర్లు ఉన్నాయి ఎప్పుడైనా సమాచారం ఇవ్వోచ్చు.

విద్యార్థుల్లో ఎంతో సృజనాత్మకత దాగి ఉంటుంది. ఒక్కొక్కరిలో ఒక్కో నైపుణ్యం ఉంటుంది. దాన్ని గుర్తించి వెలికితీసేందుకు పాఠశాలల్లో పలు కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులే ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రులుగా అవతారం ఎత్తుతున్నారు. ప్రధానమంత్రి, ఇతర మంత్రులను పత్రికలు, టీవీల్లో చూస్తుంటాం. వారు ఎలాంటి బాధ్యతలు నిర్వహిస్తుంటారో అదే తరహాలో పాఠశాలల్లో కూడా విద్యార్థులు మంత్రి



విద్యార్థి కమిటీలు ఏర్పాటైన కరీంనగర్ జడ్పీ పాఠశాల

మండలిగా ఏర్పడుతున్నారు. పాఠశాల ప్రగతికి తమవంతు కృషి చేస్తున్నారు. ఈ కమిటీలలో ఉన్నవారు తోటి విద్యార్థుల చదువులతో పాటు పాఠశాలల్లో క్రమశిక్షణ అలవడేలా చూస్తున్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ కమిటీలు పనిచేస్తూ ప్రతి విద్యార్థిలో నైపుణ్యతను పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి. ఇలా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పడుతున్న కమిటీలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

బడిలో కమిటీలు.. బహుముఖ ప్రతిభకు వారధులు

విద్యార్థులే మంత్రులుగా పర్యవేక్షణ

పెరుగుతున్న నైపుణ్యం

న్యూస్‌టుడే, చేగుంట

పాఠశాలల్లో నిరంతర ఉత్సాహం, క్రమశిక్షణ, కాలానుగుణంగా మార్పులు తీసుకొచ్చేందుకు ఎన్నోరకాల పద్ధతులు అమలు చేస్తుంటారు. బాలల కమిటీలు ఇందులో భాగమే. జిల్లాలోని పలు ప్రభుత్వ బడుల్లో ఇలాంటి కమిటీలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛపాఠశాల నిర్వహణ కోసం ప్రతి బడిలో కేంద్రమండలిని ఏర్పాటుచేశారు. ఇందులో విద్యార్థులే మంత్రులుగా వ్యవహరిస్తున్నారు. వీరే మిగతా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుసంధానకర్తలుగా ఉంటారు. ఆవరణలో హరితహారం, మధ్యాహ్న భోజనం, గ్రంథాలయం, ఆటలు, సాంస్కృతికం, స్వచ్ఛత, ప్రార్థన వంటి కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి ప్రతి విద్యార్థిపై పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులకు సమాచారం చేరవేస్తుంటాయి.

ఇదీ కేబినెట్



కరీంనగర్ జడ్పీ పాఠశాలలోని మంత్రుల కమిటీలో విద్యార్థులు

ముందుగా పిల్లలతో ఉపాధ్యాయులు కేంద్ర కేబినెట్‌ను నియమిస్తారు. ఇక్కడ ఉపాధ్యాయులు రాష్ట్రపతిలా సలహాలు ఇస్తూ పర్యవేక్షిస్తుంటారు. ప్రధానమంత్రితో పాటు క్రీడలు, ఆరోగ్యం, ఆహార, హరితహారం, సాంస్కృతిక, విద్యాశాఖ, మధ్యాహ్నభోజనం వంటి శాఖలకు మంత్రులను నియమిస్తారు. ఈ కేబినెట్ పర్యవేక్షణలో వివిధ కమిటీలు ఐక్యంగా ఉండి పనిచేస్తాయి.

సాంస్కృతికం.. అందరికీ అవకాశం



చదువుతో పాటు ప్రతి విద్యార్థికి ఆటలు కూడా ముఖ్యం. అలాగే సాంస్కృతిక ప్రదర్శనలతో నైపుణ్యం బయటకు వస్తుంది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు నృత్యంపై అవగాహన కల్పిస్తుంటారు. చక్కటి కార్యక్రమాలు చేసి చూసేవారిని ఆకట్టుకుంటుంటారు. వార్షికోత్సవంలో వీరి ప్రదర్శనలకు అవకాశం ఇస్తారు.

ప్రార్థన కమిటీ



రోజూ సమయానికి వచ్చి ప్రార్థన చేస్తే క్రమశిక్షణ అలవడుతుంది. ఈ కమిటీ ప్రతిరోజు విద్యార్థులు తప్పకుండా ప్రార్థనకు వచ్చేలా చొరవ తీసుకుంటుంది. సమయానికి రాని వారి గురించి ప్రధానమంత్రికి తెలియజేస్తారు. ప్రధానమంత్రి ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళతాడు.

ఆహార శాఖ

పోషకాలు ఉన్న ఆహారం తీసుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. పాఠశాలలో అందించే మధ్యాహ్నభోజనం అందరికీ అందేలా ఆరోగ్యకమిటీ సభ్యులు పర్యవేక్షిస్తారు. భోజనంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్ల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరిస్తారు. భోజనం చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తుంటారు. ప్లేట్లు, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని చెబుతుంటారు.



సృజనాత్మకతను పెంచే గ్రంథాలయాలు



ప్రతి బడిలో బాలల గ్రంథాలయాలు ఉండాలి. బాల సాహిత్యం, బొమ్మల పుస్తకాలు, నీతి కథలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, స్ఫూర్తి నింపే పలువురి జీవితగాథలు, పురాణాలు, సాహిత్యం వంటి పుస్తకాలు ఈ గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు రోజూ అరగంట పాటు పుస్తక పఠనానికి సమయం కేటాయించాలి. గ్రంథాలయ రిజిస్టర్‌లో సంతకం చేసి ఇంటికి పుస్తకాలు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఇవన్నీ నిర్వహణ కమిటీ చూసుకోవాలి. ఒక్క పుస్తకం కూడా పోకుండా జాగ్రత్త వహించాలి.

ఆటలతో మేలు



ప్రస్తుతం ఆటలకు తగిన ప్రాధాన్యత లభిస్తోంది. పాఠశాల స్థాయి నుంచే వివిధ రకాల క్రీడల్లో నైపుణ్యం కనబరుస్తుంటే జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది. ఈ కమిటీలోని సభ్యులు ఆటవస్తువులను విద్యార్థులకు ఇచ్చి వారు బాగా ఆడేలా ప్రోత్సహిస్తుంటారు. వారి ఆట తీరును పర్యవేక్షిస్తూ మెరికల్లా తయారు చేస్తుంటారు. ఆటలు అయిపోయాక ఆ వస్తువులను తీసుకెళ్లి భద్రపరుస్తుంటారు. ఇలా ప్రతిరోజు ఆటలాడించటంతో పరిణితి సాధిస్తుంటారు.

హరితహారంలో ఉత్సాహం



ప్రతి బడిలో చెట్లు ఉంటే విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి అందుతూ చక్కటి వాతావరణం కనిపిస్తుంది. అందుకే ఆవరణలో మొక్కలు నాటి సంరక్షిస్తుండాలి. నాటిన ప్రతి మొక్కకు నీటిని అందిస్తూ కాపాడాలి. అలాగే గడ్డి, పిచ్చిమొక్కలను తొలగిస్తుండాలి. ప్రతి విద్యార్థికి మొక్కల్ని దత్తత ఇచ్చి బాధ్యత తీసుకునేలా చూడాలి. ఇందుకోసం ఉన్న కమిటీ మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలుపుతూ ముందుకు తీసుకెళ్తుంది.

ఆరోగ్యంతోనే మనుగడ



ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేనినైనా సాధించవచ్చు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటే పాఠశాలకు వచ్చి చక్కగా చదువుకుని భవిష్యత్తులో మంచి హోదాలో స్థిరపడవచ్చు. ఇందులో భాగంగా మధ్యాహ్నభోజనం చేసే ముందు ప్రతిఒక్కరు సబ్బుతో చేతులు కడుక్కునేలా కమిటీ చూస్తుంటుంది. అలాగే చేతులకు గోర్లు పెరిగితే వాటిని తీసివేయిస్తుంది కూడా.

గోడపత్రికతో మేలు



గోడపత్రికతో ప్రతి విద్యార్థికి మేలు జరుగుతుంది. దినపత్రికల్లో విద్యార్థులకు ఉపయోగపడే సమాచారాన్ని గోడపత్రికలో రోజూ అమర్చుతుంటారు. ఇందుకోసం ప్రతిరోజు విద్యార్థులు తప్పకుండా దినపత్రికలు చదువుతుంటారు. 'ఈనాడు'లో వచ్చే హాయ్‌బుజ్జీతో పాటు ఇతర కథనాలను ఎక్కువగా వాటిలో ఉంచుతున్నారు. ప్రతి తరగతి విద్యార్థి ఈ గోడపత్రికలను చదవాల్సి ఉంటుంది.

సమర్థంగా పనిచేసేలా చూస్తా

- ప్రియాంక, పదో తరగతి



ప్రధానమంత్రిగా మంత్రులు ఎలా పనిచేస్తున్నారని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. ప్రతి నెలా నిర్వహించే సమావేశంలో పనితీరును సమీక్షిస్తాను. సమస్యలు ఉంటే అక్కడే పరిష్కరించే విధంగా చూస్తాను. ఒక వేళ నాతో సాధ్యం కాకపోతే ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళతాను.

సంతోషంగా ఉంది: దివ్య, పదో తరగతి



మంత్రుల కమిటీలో నేను ఉండటం సంతోషంగా ఉంది. పాఠశాల స్థాయిలోనే ఇలా చేయటం వల్ల నాయకత్వ లక్షణాలు కనిపిస్తుంటాయి. అలాగే విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇలాంటి కమిటీలు మా పాఠశాలలో ఏర్పాటు చేసుకోవటం సంతోషంగా ఉంది.

విద్యార్థులో నైపుణ్యం పెంచేందుకే: అమరశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, కరీంనగర్



ప్రతి విద్యార్థిలో నైపుణ్యం పెంచేందుకే పాఠశాలలో ఇలాంటి కమిటీలను ఏర్పాటుచేశాం. ప్రతి కమిటీ సభ్యులు నెలనెలా సమావేశాలు ఏర్పాటుచేసి వాటి నివేదికలను మాకు అప్పగిస్తారు. దీనివల్ల సమస్యలను విద్యార్థుల ద్వారానే తెలుసుకునేందుకు ఆస్కారం ఏర్పడింది. ఇలాంటి కార్యక్రమాలతోనే మా బడి గత సంవత్సరం స్వచ్ఛపాఠశాలగా జిల్లా స్థాయిలో ఎన్నికైంది.



పాఠశాలలో పెరిగిన చెట్లు

విరివిగా మొక్కలు: మానసదేవి, హరితహారం ఇన్‌ఛార్జి



విద్యార్థులతో మొక్కలు నాటించి వాటిని సంరక్షిస్తున్నాం. హరితహారం కమిటీకి నేను ఇన్‌ఛార్జిగా ఉన్నాను. ప్రతి విద్యార్థికి మొక్కలు దత్తత ఇవ్వడంతో వేసవిలో కూడా నీటిని అందించారు. ఇప్పుడవన్నీ ఏపుగా పెరిగాయి. ఈ విషయంలో హరితహారం కమిటీ బాగా పనిచేస్తోంది.

విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుంది: శ్రీనివాస్, ఉపాధ్యాయులు



పాఠశాలల్లో కేబినెట్ కమిటీలను ఏర్పాటు చేయటంతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు కూడా నమ్మకం ఏర్పడుతుంది. మా బడిలో పదో తరగతిలో వరుసగా మూడు సార్లు శతశాతం సాధించాం. ఈ ఫలితాలకు ఇలాంటి కమిటీలు కూడా ఎంతో ఉపయోగపడ్డాయి.

బహుళ పంటలతో భలే లాభాలు

ఒకేసారి 6 రకాల కూరగాయల సాగు

క్షీరసాగర్‌లో యువ రైతుకు సిరులు

న్యూస్‌టుడే, ములుగు

మారుతున్న కాలంతో పాటు అన్ని రంగాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయ రంగంలో మాత్రం చాలామంది రైతులు పాత పద్ధతిలోనే పంటలు సాగు చేస్తూ నష్టాల పాలవుతున్నారు. ఇలాంటి పద్ధతికి స్వస్తి పలికి నూతన పరిజ్ఞానాన్ని వినియోగించి సాగుచేస్తున్నవారెందరో మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ములుగు మండలం క్షీరసాగర్‌లో కొన్యాల శ్రీనివాస్‌రెడ్డి కూడా ఇదే తరహాలో సాగుతున్నాడు. ఉన్న కొద్దిపాటి నీటిని పొదుపుగా వాడుతున్నాడు. ఒకే పంట వేయకుండా ఏకకాలంలో 6 రకాల కూరగాయలు సాగు చేస్తున్నాడు. అన్నింటికీ మార్కెట్‌లలో గిరాకీ బాగుండటంతో మంచి లాభాలు చూస్తున్నాడు.



చిక్కుడు తోట



పొట్లకాయ..



కాకర తోట



సొర ..

బహుళ పంటల సాగు

యువరైతు శ్రీనివాస్‌రెడ్డికి 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇంతకుముందు వరి లాంటి దీర్ఘకాలిక పంటలే సాగు చేస్తుండేవాడు. తన భూమిలో ఉన్న నాలుగు బోరు బావుల ద్వారా వచ్చే నీరు సరిపోయేది కాదు. దీంతో తరచూ నష్టాలు తప్పేవి కాదు. ఈ అనుభవాలతో తక్కువ నీటితో ఎక్కువ లాభాలు అందించే కూరగాయ తోటలు సాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. నీటిని పొదుపు చేసేందుకు ప్రత్యేకంగా పంపుహౌస్ నిర్మించాడు. బోరుబావుల ద్వారా వచ్చే నీటిని ఇందులో నిల్వ చేసి బిందు సేద్యం ద్వారా కూరగాయ తోటలకు సరఫరా చేస్తున్నాడు. 10 ఎకరాలలో పందిరి నిర్మించారు. ఒకేసారి పలు రకాలైన కూరగాయ తోటలను సాగు చేసేందుకు ఏర్పాట్లు చేశాడు. ప్రస్తుతం సొర, కాకర, చిక్కుడు తోటలు ఒక్కొక్కటి రెండు ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నాడు. బీర, పొట్ల, స్వీట్‌కార్న్ తోటలను ఒక్కో ఎకరం చొప్పున పండిస్తున్నాడు. అన్నీ ప్రస్తుతం కోతకు వచ్చాయి.

మార్కెట్‌లో డిమాండ్

శ్రీనివాస్‌రెడ్డి పండిస్తున్న అన్ని రకాల కూరగాయలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ పలుకుతోంది. 10 ఎకరాల విస్తీర్ణంలో సొర, బీర, కాకర, పొట్ల, చిక్కుడు, స్వీట్‌కార్న్ తోటల సాగుకు సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చయింది. ప్రస్తుతం అన్ని పంటల నుంచి వచ్చే దిగుబడుల నుంచి ఇప్పటివరకు రూ.8 లక్షల వరకు ఆదాయం వచ్చిందన్నారు. పంటలు ఇంకా మిగిలి ఉన్నందున, మరిన్ని లాభాలు వస్తాయని తెలిపారు. ఇతని దిగుబడుల్లో చాలావరకు వంటిమామిడిలోని ప్రైవేటు కూరగాయల కొనుగోలు కేంద్రాల వ్యాపారులు వచ్చి తీసుకెళ్తున్నారు. మిగిలిన వాటిని వంటిమామిడిలోని మార్కెట్‌కు తరలిస్తున్నామన్నారు.

నిరాశ రాకూడదు

- శ్రీనివాస్‌రెడ్డి, యువ రైతు



నీరు తక్కువగా ఉందని, పంటలు పండటం లేదని, మార్కెట్‌లో ధర పలకడం లేదని రైతులు ఎప్పుడూ నిరాశ చెందకూడదు. ఉన్న వాటిలో సరికొత్తగా ఆలోచించి ఒకేసారి పలు రకాలైన కూరగాయలు సాగుచేయాలి. ఇలా చేస్తే ఎవరికీ నష్టాలు రావు. ఇది నేను స్వయంగా సాగు చేసిన అనుభవంతో చెబుతున్నా. ప్రస్తుతం ప్రతిరోజు నాతో పాటు మరో 12 మందికి తోటలో పని కల్పిస్తున్నా.

పక్షుల్లోనూ అనుబంధాలు!

నెమలి కోసం తోటిపక్షుల ఆర్తనాదాలు

తిరిగి అడవి చేరటంతో శాంతించిన తీరు

న్యూస్‌టుడే, వర్గల్

అప్పటివరకు తోడున్న ఆప్తులు ఎవరైనా దూరమైతే మనం ఎంతలా తల్లడిల్లుతామో.. వారి కోసం ఎంతలా పరితపిస్తామో కదా.. ఇలాంటి అనుబంధాలు పక్షులలోనూ ఉంటాయి. వర్గల్ మండలంలోని నెంటూరులో నెమలి గాయపడ్డ ఉదంతంలో ఈ విషయం స్పష్టమైంది. వివరాలివి.. మూడు రోజుల క్రితం నెంటూరు సమీపంలోని ప్రైవేటు వ్యవసాయ పరిశోధన క్షేత్రం వద్ద విషాహారం తిని ఒక మగ నెమలి అస్వస్థతకు గురై పడి ఉంది. దీన్ని వ్యవసాయ క్షేత్రం కాపలాదారు ఎల్కంటి సురేశ్ గమనించి దానికి సపర్యలు చేసి అటవీ అధికారులకు అందజేశాడు. ఈ మేరకు అటవీ అధికారి వేణుగోపాల్.. నెమలిని వైద్యం కోసం తరలించారు. మూడు రోజులుగా గోపాలమిత్రతో వైద్యం చేయించగా శనివారం నాటికి పూర్తిగా కోలుకుంది. ఇదిలా ఉండగా అస్వస్థతకు గురైన పక్షిని అధికారులు తీసుకెళ్లిన నాటినుంచి దాని తోటి నెమళ్లు ఆ ప్రాంతంలో మూడు రోజులుగా అరుస్తూ ఆర్తనాదాలు చేస్తుండటాన్ని స్థానికులు గమనించారు. ఈ



నెమలిని అడవిలో వదిలేస్తున్న అటవీ అధికారులు

విషయం అధికారులకు తెలపటంతో అప్పటికే వైద్యంతో కోలుకున్న నెమలిని, దాన్ని స్వాధీనం చేసుకున్న చోటనే వదిలేశారు. దీంతో ఆ ప్రాంతంలో గత మూడు రోజులుగా వినిపిస్తున్న నెమళ్ల అరుపులు ఆగిపోయాయని స్థానికులు తెలిపారు. అనుబంధాలు, ఆప్యాయతలు మనుషుల్లోనే కాదు.. పక్షుల్లోనూ ఉంటాయని ఈ ఉదంతం మరోమారు తెలియజేసింది.



చైతన్యం.. చేతనం

● ఉత్సాహం కోసం పరుగు

● ఏడో మారథాన్‌కు నగరం సిద్ధం



పూర్తి మారథన్..	1500 మంది
సగం మారథాన్	6000 మంది
10కి.మి. పరుగు	6000
5.కి.మి పరుగు	6500

మారథాన్‌లో పాల్గొనే వారంతా ఇప్పటికే తమ పేర్లు నమోదు చేసుకున్నారు. శనివారం 5.కి.మి. సన్నాహక పరుగులో ఔత్సాహికులంతా పాల్గొనడానికి అవకాశం ఇచ్చారు. అయితే 20వ తేదీన జరిగే 7వ మారథాన్‌లో మాత్రం కచ్చితంగా పేర్లు నమోదు చేసుకున్నవారినే అనుమతిస్తారు.

ఈనాడు-హైదరాబాద్

ఏకబిగిన 42.195 కిలోమీటర్ల పరుగు సాధారణ విషయం కాదు. అయితే నగరంలో ఇప్పుడు అనేక మంది వయసుతో నిమిత్తం లేకుండా పరుగు తీసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఈ భారీ కార్యక్రమానికి నగరం వేదిక అవుతోంది. ఆదివారం పీపుల్స్ ప్లాజా (నెక్లస్ రోడ్డు) నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు సాగే మారథాన్ (42.195కి.మి)లో సగం(21.095కి.మి) సహా 10కి.మి., 5కి.మి పరుగుకు నగరం వేదికగా నిలవనుంది.

ఐదుగురితో ప్రారంభమై..

హైదరాబాద్ రన్నర్స్.. 2007లో కేవలం ఐదుగురు సభ్యులతో ప్రారంభమైంది. జీవితం క్రియాశూన్యంగా.. నిస్తేజంగా ఉండకూడదనే నినాదంతో హైదరాబాద్ రన్నర్స్ ప్రారంభమైంది. ఊబకాయంతో బాధపడే వారి సంఖ్య పెరగుతున్నా.. గుండెపోటు.. ఒత్తిళ్లు తదితర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమాలు ఉత్తేజితం చేయనున్నాయి. క్రియాశీలకంగా(యాక్టివ్‌గా) ఉంటేనే ఆరోగ్యమని ఇప్పటికే పలు పరిశోధనలు వెల్లడించాయి. నగర ప్రజలు క్రియాశీలకంగా అవ్వాలంటే.. వారిని ఒక చోటికి చేర్చాలనే ఆలోచన నుంచి ఆచరణ రూపం దాల్చిందే హైదరాబాద్ రన్నర్స్. దాదాపు దశాబ్దం క్రితం కేవలం ఐదుగురు సభ్యులతో ప్రారంభమైన ఈ సంస్థలో ఇప్పుడు సుమారు 20 వేల మంది సభ్యులుగా ఉన్నారు. అంతా ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నవారే.



శిక్షణ ఇలా.. మారథాన్‌లో పాల్గొనేందుకు నిత్యం ఉదయాన్నే పరుగుతో తమ జీవితాన్ని క్రియాశీలకంగా మలుచుకోవాలనుకునే వారికి హైదరాబాద్ రన్నర్స్ శిక్షణ ఇస్తోంది. దాదాపు 300మంది వలంటీర్లు ఉచితంగానే ఈ శిక్షణ ఇస్తుంటారు. కేబీఆర్ పార్కు, గచ్చిబౌలి స్టేడియం, సికింద్రాబాద్ క్లబ్ సహా వివిధ గేటెడ్ కమ్యూనిటీల్లో 'హైదరాబాద్ రన్నర్స్' శిక్షణ ఇస్తుంటుంది. ఏ ప్రాంతంలో ఉండే వారు ఆ ప్రాంతంలోనే శిక్షణ పొందవచ్చని నిర్వాహకులు చెబుతున్నారు. వారంలో మూడు రోజుల పరుగు, రెండు రోజుల పాటు శరీర దారుఢ్యం పెంచుకునేందుకు మరో రోజు సైక్లింగ్, ఈతలో ఒక రోజు శిక్షణ ఇస్తారు. ఇలా 16 నుంచి 18 వారాల పాటు శిక్షణ తీసుకుంటే క్రమంగా 10కి.మి.. సగం మారథాన్.. ఆ తరవాత ఫుల్ మారథాన్‌లో పాల్గొనేందుకు వీలవుతుంది. ఇలా శిక్షణ పొందాలనుకునే వారంతా వాట్సప్ బృందాలుగా ఏర్పడుతున్నారు. ఎక్కడి వారికి ఆ ప్రాంతంలో ఉండే క్లబ్ పరిధిలోనే శిక్షణ ఇస్తుంటారు. వీరికి ఏ రోజు ఎలా శిక్షణ ఇవ్వాలన్నది హైదరాబాద్ రన్నర్స్ నుంచి ఆదేశాలు వాట్సప్, ఈ మెయిల్ రూపంలో వెళ్తుంటాయి.

ఆత్మవిశ్వాసం పెంపొందుతోంది : కిరణ్మయి

నా 40ఏళ్ల వయసులో (2012) మారథన్‌లో పాల్గొనాలనే ఆలోచన వచ్చి శిక్షణ తీసుకోవడం ప్రారంభించాను. 2013కి వచ్చేసరికి సగం మారథాన్‌లో పాల్గొన్నా.. 2015 నుంచి పూర్తి మారథన్‌లో పాల్గొంటున్నా. అనేక మంది 40ఏళ్లు దాటిన తరవాత పరుగులు పెట్టగలమా అని సందేహిస్తుంటారు. అయితే వయసుతో పని ఉండదు.. క్రమ పద్ధతిలో శిక్షణ పొందితే ఏదైనా సాధ్యమై. ఇలాంటి శిక్షణ వల్ల జీవితం చాలా క్రియాశీలకంగా మారుతుంది. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. ఎలాంటి అనారోగ్యాలు దరి చేరవు. ఆత్మవిశ్వాసంతో జీవితం గడపవచ్చు.

ఏడో మారథాన్..

నగరంలో ఇప్పటి వరకు ఆరు మారథాన్‌లు జరిగాయి. ఇప్పుడు నిర్వహించబోయేది ఏడోది. ఇందులో మొత్తం 20వేల మంది పాల్గొనున్నారు. సుమారు 3వేల మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఈ మారథాన్‌లో తమ సత్తా చాటనున్నారు. మరో 17వేల మంది నగరవాసులు.. చుట్టుపక్కల జిల్లాలకు చెందినవారే కావడం గమనార్హం.

ఉప మార్గం ఉఫ్

● బాహ్యవలయ దారి సర్వీసు రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

● 316 కిలోమీటర్లకు పూర్తయింది 150కిలోమీటర్లే..!

● గుత్తేదారుల వైఖరితో వాహనదారులకు సంకటం





శంషాబాద్ నుంచి గచ్చిబౌలికి వెళ్లే మార్గంలో చెన్నమ్మ హోటల్ వరకు మాత్రమే సర్వీసు రోడ్డు అందుబాటులోకి వచ్చింది.

అప్పా కూడలి నుంచి నార్సింగి కూడలి వరకు మాత్రం ఇరువైపులా రహదారి అందుబాటులో ఉంది.

శంషాబాద్‌లోని తొండుపల్లి జంక్షన్ నుంచి పోశెట్టిగూడ వరకు రోడ్డు పనులు ప్రారంభించలేదు.

న్యూస్‌టుడే, మొయినాబాద్

అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ మహానగరానికి మణిహారమైన బాహ్యవలయ రహదారికి ఎంతో కీలకమైన సర్వీసు రోడ్డు(ఉప మార్గం) నిర్మాణంపై తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ రహదారి అతికొద్ది మేర మినహాయించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా.. సర్వీసు దారి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. రెండేళ్ల క్రితం పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టినా.. ప్రస్తుత పరిస్థితి ఒక అడుగు ముందుకైతే.. పది అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. బాహ్యవలయ రహదారికి కుడి, ఎడమ ఇరువైపులా అదే స్థాయిలో సర్వీసు మార్గం నిర్మాణం చేయాల్సి ఉంది. కొద్ది మేర వీటి నిర్మాణాలు చేసినా.. ఆ దారిపై ప్రయాణిస్తే గమ్యానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఆయా రోడ్ల నిర్మాణంపై నెలకొన్న సమస్యలపై 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనం..

సుమారు రూ.6,696కోట్ల నిధులతో చేపట్టిన 158 కిలోమీటర్ల మేర బాహ్యవలయ రహదారి నిర్మాణం దాదాపుగా పూర్తయ్యి అందుబాటులోకి వచ్చింది. కేవలం కండ్లకోయ వద్ద మాత్రమే పనులు మిగిలి ఉన్నాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలోనే సర్వీసు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలోనే ప్రణాళికలు రూపొందించారు. ఇందుకు సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభించారు. బాహ్యవలయానికి సమానంగా రెండు వైపులా రెండు లైన్లలో సర్వీసు దారులు నిర్మించాల్సి ఉంది. దీని ప్రకారం 316 కిలోమీటర్ల పొడవున సర్వీసు రహదారులు ఉండాలి. ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. బాహ్యవలయ రహదారి నిర్మాణ సమయంలో 290 కిలోమీటర్ల మేర సర్వీసు రోడ్డు నిర్మించాలని ఒప్పందం ఉండగా.. కనీసం ఆ మేరకైనా నిర్మాణం చేశారా అంటే..? అదీ లేదు. కేవలం 150 కిలోమీటర్ల వరకు మాత్రమే అక్కడక్కడ దారి అందుబాటులో ఉంది. ఇక 20కిలోమీటర్లలో అసలు నిర్మాణ పనులే చేపట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. శివారు ప్రాంతం బాహ్యవలయ రహదారికి అటు, ఇటుగా ఉండగా వీటికి సర్వీసు రోడ్లే కీలకం. ఉపమార్గం అసంపూర్తిగా మారడంతో ఒకేమార్గంలో వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.


దర్గా వద్ద పూర్తికాని రహదారి

అనుసంధానం కరవు.. అవుట్ రింగు రోడ్డు చుట్టుపక్కల వందల సంఖ్యలో గ్రామాలున్నాయి. వీరు ఒక వైపు నుంచి మరో వైపునకు చేరుకునేందుకు సబ్ వేలు నిర్మించారు. దారికి అనుసంధానంగా ప్రయాణించేందుకు మాత్రం సర్వీసు రోడ్డు లేకపోవడంతో గ్రామాల్లో చిన్నపాటి సందుల్లో నుంచి ప్రయాణించాల్సి వస్తోంది. వాస్తవానికి అవుటర్ రింగు రోడ్డు నిర్మించాక చాలావరకు గ్రామాల్లో లింకు రోడ్లు తెగిపోయాయి. అవన్నీ దాదాపుగా రింగు రోడ్డులో కలిసిపోయాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని అనుసంధానంగా సర్వీసు రోడ్డు నిర్మిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనివల్ల గ్రామాల మధ్య అనుసంధానం ఉంటుందని చెప్పింది. ఈ హామీ నేటికీ నెరవేరని పరిస్థితి నెలకొంది.

ఇదీ పరిస్థితి..

● శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ నుంచి హిమాయత్‌సాగర్ జలాశయం ఒడ్డు మీదుగా గతంలోనే ఉన్న పంచాయతీరాజ్ రహదారి మీదుగా హిమాయత్‌సాగర్‌కు చేరుకోవాల్సి వస్తోంది.

● శామీర్‌పేట-కీసర మార్గంలో పది కిలోమీటర్ల మేర ఉప రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు.

● ఘట్‌కేసర్ నుంచి పెద్ద అంబర్‌పేట మార్గంలో నాలుగు కిలోమీటర్లు, ఘట్‌కేసర్ నుంచి కీసర మార్గంలో ఆరు కిలోమీటర్ల దూరంలో అసలు నిర్మాణమే కాలేదు.

● ఫైనాన్షియల్ జిల్లా కేంద్రం నుంచి బాహ్య వలయంపై వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో అపసవ్య(రాంగ్‌రూట్)లో పైకి ఎక్కాల్సి వస్తోంది.

● కోకాపేట సమీపంలో రెండేళ్ల క్రితం కురిసిన వర్షానికి బాహ్యవలయ రహదారి కొద్దిమేర కూలింది. మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. సర్వీసురోడ్డు మార్గంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులు చేసిన కొద్ది కాలానికే రోడ్డులో గుంతలు పడ్డాయి.

● సర్వీసుమార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో.. కొంతమంది ద్విచక్ర వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా బాహ్యవలయ రహదారిపైకి వస్తున్నారు. యువకులు బాహ్యవలయంపై రేసుల్లో పాల్గొంటున్నారు.

● బాహ్యవలయ రహదారికి ఇరువైపులా కాల్వల నిర్మాణం చేశారు. వర్షం పడితే బాహ్యవలయ రహదారిపై నుంచి కాల్వల్లోకి నీటిని మళ్లించేందుకు ఏర్పాట్లు చేశారు. శివారు ప్రాంతాల్లోని మురుగునీటిని ఈ కాల్వల్లో కలిపేస్తుండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది.

● రహదారికి అటు.. ఇటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది.



పేకాట అడ్డాలపై పోలీసుల దాడులు పెరిగాయి. శివారు ప్రాంతాల్లో సైతం పేకాటపై పోలీసులు ఉక్కుపాదం మోపుతుండడంతో.. ఆ వ్యసనానికి అలవాటు పడిన వారు మరో దారి చూసుకుంటున్నారు. పేకాట, జూదానికి అలవాటు పడిన వారిని ప్రస్తుతం కొందరు మట్కావైపు మళ్లిస్తున్నారు. దీంతో శివారులో మట్కా జాడ్యం ఇటీవల పెరుగుతోంది. శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఇటీవల రాజేంద్రనగర్ ముస్తఫానగర్‌లో నలుగురు మట్కా సబ్‌బుకీలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు బుకీలు పురానాపూల్‌లో ఉంటారని తెలిపారు. సదరు బుకీలను విచారిస్తే.. ఈ మట్కాదందా మొత్తం ముంబయి కేంద్రంగా కొనసాగుతోందని తేలడంతో పోలీసులు అవాక్కయ్యారు. కూలీల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఈ ఆట ఆడేవారిలో ఉన్నారని తెలిసింది.

మట్కాతో మటాష్..

- జూదరులంతా అటువైపు మళ్లుతున్నారు..
- శివార్లలో పెరుగుతున్న జాడ్యం
- ముంబయి కేంద్రంగా కొనసాగుతున్న దందా
- కూలీల నుంచి ప్రభుత్వోద్యోగుల వరకు బాధితులే



ఇటీవల పట్టుబడిన సబ్ బుకీలతో ఎస్ఓటీ పోలీసులు (పాతచిత్రం)

హైదరాబాద్, న్యూస్‌టుడే

నగర శివారు ప్రాంతాల్లో ఇటీవల మట్కా జాడ్యం పెరుగుతోంది. గతంలో పేకాట ఆడిన వారిలో చాలామంది మట్కావైపు ఆకర్షితులవుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు పేకాటపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. సరదాగా ఇంట్లో ఆడినా ఎస్వోటీ పోలీసులు వారిపై దాడులు నిర్వహిస్తున్న సందర్భాలు ఉన్నాయి. దీంతో ఎక్కడా పేకాట ఆడలేని పరిస్థితి నెలకొంది. కొందరు పేకాట ఆడటానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లివస్తుండగా... మరికొందరు ఇక్కడే ఉంటూ మట్కా ఆడుతున్నట్లు సమాచారం. ఇటీవల పట్టుబడిన నలుగురు సబ్‌బుకీలను విచారించగా.. ఇలాంటి సబ్‌బుకీలు నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిసినట్లు సమాచారం. పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, బహద్దూర్‌పురా, బార్కాస్, పురానాపూల్, బేగంబజార్, గౌలిగూడ, కోఠి, చాదర్‌ఘట్ ప్రాంతాల్లో మట్కా దందా కొనసాగించే సబ్ బుకీలు ఉన్నారు. ప్రస్తుతం ఈ ఆటకు అలవాటు పడిన వారిలో కూలీల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉన్నతోద్యోగులు కూడా ఉన్నట్లు సమాచారం. వీరంతా కాకుండా తాజాగా పేకాట ఆడేవారంతా ఈ ఆటకు అలవాటు పడి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ప్రస్తుతం మట్కా సబ్‌బుకీలపై కూడా సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసులు కన్నేసి ఉంచడంతో కొందరు నేరుగా ముంబయికి చెందిన బుకీలతో సంబంధాలు పెట్టుకొని ఆట కొనసాగిస్తున్నారు. ఇలాంటి వారిని పట్టుకోవడం కూడా కష్టమని పోలీసులు అంటున్నారు. గతంలో పురానాపూల్, బహద్దూర్‌పురా తదితర ప్రాంతాలలో మట్కా ఆటను బహిరంగంగా నిర్వహించే వారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆయా ప్రాంతాలలో ఈ ఆటను బహిరంగంగా నిర్వహించడానికి బుకీలు సాహసించడంలేదు. అయితే ఫోన్లలో ఈ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

రోజుకు నాలుగు ఆటలు

ముంబయి కేంద్రంగా కొనసాగే ఈ ఆటలో ప్రధానమైన ఆటలు ముంబై, కళ్యాణ్ పేర్లతో నడిపిస్తున్నారు. ఇందులో ఓపెన్, క్లోస్ అంటూ రెండు రకాల ఆటలు ఉంటాయి. కళ్యాణ్ ప్రతిరోజు మధ్యాహ్నం 3.30గంటలకు ఓపెన్‌గా, సాయంత్రం 5.30గంటలకు క్లోజ్ అనే పేరుతో సాగిస్తున్నారు. అలాగే ముంబై రాత్రి 9.30, అర్ధరాత్రి 12గంటలకు ఉంటుంది. ఇవే కాకుండా ఇంకా చాలా రకాల పేర్లతో మట్కా ఆటలు ఉంటాయని ఓ బుకీ పోలీసులకు తెలిపాడు. ఈ ఆటను ఆడేవారు 0 నుంచి 9 వరకు గల అంకెలపై తమ పందెం కాస్తారు. బుకీలకు ఫోన్ల ద్వారా తమ ఇష్టమైన సంఖ్యలను తెలుపుతారు. ఒక్కో సంఖ్యపై కాసే పందెం వివరాలను వివరిస్తారు. లాటరీ మాదిరిగా ఉండే ఈ ఆటలో ఒక సంఖ్యపై రూ.100 కాస్తే అదే సంఖ్య వచ్చినట్లయితే బుకీ వీరికి పదిరెట్లు అధికంగా ఇస్తారు. ఈ ఆటలకు సంబంధించిన పూర్తి సమాచారం అంతర్జాలంలో ఉంటుంది. దీంతో మట్కా ఆడుతున్న వారిని గుర్తించడం పోలీసులకు కష్టంగా మారింది. అయితే బుకీల దగ్గర మాత్రం ఆటగాళ్ల వివరాలు ఉంటాయని, వారిని గుర్తించడానికి అవకాశం ఉంటుందని ఓ పోలీసు అధికారి తెలిపారు. ఇలాంటి సమాచారం ఆధారంగా నగరంలోని పలు ప్రాంతాలలో అప్పుడప్పుడు బుకీలను అరెస్టు చేయగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

లక్షలు పోగొట్టుకుంటున్న ఆటగాళ్లు

ముంబయి కేంద్రంగా నడిచే మట్కా ఆటకు సంబంధించిన సంఖ్యలను ఎలా నిర్ణయిస్తారనే విషయం కూడా ఎవరికీ తెలియదు. కాని ఆటగాళ్లు మాత్రం దీనిపై తీవ్రంగా ఆలోచించి పాత రికార్డులను రోజంతా పరిశీలించి ఏ సంఖ్య వస్తుందో ఊహించి పందెం కాస్తుంటారు. ఈ క్రమంలో చాలామంది లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఈ ఆటకు అలవాటు పడ్డాడు. ఆరు నెలల్లో సుమారు రూ.25లక్షల వరకు పోగొట్టుకున్నాడు. పోయింది రాబట్టడానికి ఇంకా ఆట నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నాడు. ఇలాంటి వారు నగరంలోనూ ఉన్నారు. ఈ ఆటాడే వారు ముందుగా డబ్బులను బుకీల దగ్గర జమ చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజు ఆడేతీరును బట్టి అక్కడ డబ్బులు జమవుతుంటాయి..కరిగిపోతుంటాయి.

కుటుంబ సభ్యులే గమనించాలి

మట్కా ఆటను కొనసాగిస్తున్న బుకీలను పోలీసులు గుర్తించగలుగుతారు. అలాంటి వారిని అప్పుడప్పుడు అరెస్టు చేస్తున్నారు. పోలీసుల నిఘాతో బుకీలు భయపడుతూ ఈ దందాను సాగిస్తున్నారు. కానీ ఆటగాళ్లను గుర్తించడం కష్టంగా మారిందని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. మట్కా ఆడేవారిని కుటుంబ సభ్యులే గుర్తించాలని పోలీసులు అంటున్నారు. వారి వ్యవహారాన్ని పరిశీలిస్తే గుర్తించడం పెద్ద కష్టంకాదని అంటున్నారు. అయితే కుటుంబ పెద్దలే ఈ ఆటకు అలవాటు పడటంతో ఏమిచేయలేని పరిస్థితి నెలకొంటుంది. కానీ వారిని గుర్తించకపోతే కుటుంబం ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి ఆటల వలన ఆటగాళ్లకు ఎప్పటికీ లాభం ఉండదని సదరు పోలీసు అధికారి వివరించారు. ఈ విషయాన్ని గుర్తించేలోగా వారికి ఈ ఆట వ్యసనంగా మారుతోంది. ప్రధానంగా యువకులు ఉన్న ఇళ్లలో కుటుంబ సభ్యులు వారిపై ఓ కన్నేసి ఇలాంటి ఆటలకు అలవాటు పడకుండా చూసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

బండలు మోసి.. కండలు పెంచి



- ఆర్నాల్డ్ చిత్రం చూసి స్ఫూర్తి పొందిన ఏకే.రారి
- అయిదు సార్లు మిస్టర్ ఇండియా విజేత

ఒకప్పుడు బండలు మోసిన చేతులు.. ఇప్పుడు కండల వీరుడు. అప్పటికి ఇప్పటికి ఆయనలో ఉంది ఒకటే.. గుండెల నిండా ఆత్మవిశ్వాసం. గెలుపుపై ధీమా. అతని మనోబలమే ఇప్పుడు మిస్టర్ ఆసియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేసింది. ప్రపంచ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల బరిలో నిలిపింది. ఇప్పుడు అతను చెప్పే మాట ఒక్కటే.. పతకంతో తిరిగి రావాలి.. పతకం సాధించుకు రావాలి. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో ఉద్యోగం చేస్తున్న ఏకే.రారి తన కండల వెనుక ఉన్న ప్రయాణాన్ని జూబ్లీహిల్స్‌లోని స్టీల్ జిమ్‌లో వివరించారు.

న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

ఎ.కె.రారి.. కేరళలోని అంబల్‌పూర్ అనే చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు ఇద్దరు వ్యవసాయం మీదనే ఆధారపడేవారు. రారి చదువు అంతంత మాత్రమే. పదో తరగతి వరకు అతి కష్టంగా చదివారు. ఆర్నాల్డ్ లాంటి కండల వీరుడి పోస్టర్లు చూసి తానూ అలా మారాలని అనుకున్నారు. 1988లో త్రిస్సూర్ ప్రాంతంలో సమీపంలోనే ఉన్న పీటర్ అనే శిక్షకుడిని సంప్రదించారు. పరిస్థితిని చెప్పడంతో ఉచితంగా శిక్షణనిచ్చేందుకు అంగీకరించారు. కాని దేహదారుఢ్య పోటీల్లో ఒక్క శిక్షణే కాదు. . మంచి ఆహారం తీసుకోవాలి. అక్కడే ఆయన ఆలోచన మారింది.

పని చేస్తూ.. శిక్షణ

శిక్షణకు అవసరమైన ఆహారం తీసుకోవాలంటే రోజుకు కనీసంగా రూ.25 ఖర్చవుతుందని శిక్షకుడు చెప్పారు. రోజు అరటిపండ్లు, కోడిగుడ్లు, పాలు ఇలా తీసుకోవాల్సి ఉంటుంది. కష్టపడి పనిచేసే తన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టలేక సమీపంలో ఉన్న టైల్స్ పరిశ్రమలో ఉద్యోగంలో చేరారు. అక్కడ బండలు ఎత్తి ట్రాలీలో పెట్టే పనిలో కుదిరారు. అందుకు రోజుకు రూ.25 ఇచ్చే వారు. ఆటో ట్రాలీలు శుభ్రం చేస్తే మరో రూ.10 ఇచ్చే వారు. రోజుకు రూ. 35 కూడబెట్టి అవసరమైన ఆహారం తీసుకొనేవారు. దాదాపు రెండేళ్లు రారి ఇక్కడ పనిచేశారు.

డార్జిలింగ్ పయనం..

ఎ.కె.రారికి 1990లో తొలిసారిగా డార్జిలింగ్‌లో జరిగిన జూనియర్ స్థాయి మిస్టర్ ఇండియా(అండర్-21)లో ఎంపికయ్యారు. ఎక్కడ లేని ఉత్సాహంతో డార్జిలింగ్‌కు వెళ్లాడు. పోటీలో ఎలాగైనా గెలవాలనే కసితో పాల్గొన్నాడు. తాను కూడగట్టిన కండలను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. అక్కడ మొదటి స్థానాన్ని దక్కించుకున్నాడు. బంగారు పతకాన్ని సాధించారు. ఆ సమయంలో బెన్నీ ఫ్రాన్స్ అనే శిక్షకుడు పరిచయమయ్యారు. ఆయన ద్వారా దక్షిణ మధ్య రైల్వేలో క్రీడాకారుల కోటాలో ఉద్యోగం సంపాదించాను. ఒకపక్క ఉద్యోగం, మరోపక్క లక్ష్యం ఆయనను ముందుకు నడిపించింది. ఇలా 1991 నుంచి 1994 వరకు దక్షిణ భారత దేహ దారుఢ్య పోటీల్లో వరసగా బంగారు పతకాలను సాధించారు. 1995 నుంచి 1999 వరకు వరసగా అయిదుసార్లు 'మిస్టర్ ఇండియా ఛాంపియన్ షిప్' పోటీల్లో విజేతగా నిలిచారు. బంగారు పతకాలను అన్నింటినీ వరసగా తన ఖాతాలో వేసుకున్నారు.

అదే శ్రమ.. అదే పోటీ

ఉద్యోగం పూర్తయిన తరువాత ఖాళీగా ఉండే 46 ఏళ్ల ఎ.కె.రారి ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని స్టీల్ జిమ్‌లో శిక్షకుడిగా పనిచేస్తున్నారు. ఇక్కడ ఉండి శిక్షణనివ్వడమే కాకుండా తన కండలకు మరింత ఒంపులు తెచ్చుకుంటున్నారు. ఇలా ఈ నెల 20 నుంచి 25 వరకు దక్షిణ కొరియాలోని సియోల్‌లో జరిగే మిస్టర్ ఆసియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు(మాస్టర్స్ విభాగం) ఎంపికయ్యారు. అక్టోబరు 2న మంగోలియాలో జరిగే వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకూ ఎంపికయ్యారు.

పతకాలతో వస్తా.. పేదవారికి సాయం చేస్తా

'సియోల్‌లో, మంగోలియాలలో జరిగే పోటీల్లో తప్పనిసరిగా బంగారు పతకం సాధించాలనేదే నా కోరిక. చిన్నప్పుడు ఆర్నాల్డ్‌ను చూసి అలా కావాలని అనుకున్న కోరిక ఇలా నా ప్రయాణాన్ని నడిపించింది. ఆ రెండు పతకాలను సాధించి నా కోరికను నేరవేర్చుకోవాలని అనుకుంటున్నా. చాలా మందికి ఇలా నేర్చుకోవాలని ఉంటుంది. అలాంటి వారికి శిక్షణను ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధం.' అంటున్నారు రారి.



వ్యాయామ శిక్షకులతో ఎ.కె.రారి

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

భారత జాతీయోద్యమం

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిల్ల చట్టాన్ని 'భిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేద్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతరం ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతరం ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతరం ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-3	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్ పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I <u>thought</u> that he <u>could help</u> me.
ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he <u>can help</u> her'.
Indirect speech: He said that he <u>could help</u> her.
iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).
iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

– ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

– పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

– బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

– వాడపల్లి నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.





విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెస టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

– సీఏ పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

– ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

పోలీసుల అదుపులో మాజీ మావోయిస్టు నేత

నాగారం, సిద్దిపేట టౌన్: పీపుల్స్‌వార్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన అనంతరం ఛత్తీస్‌గఢ్-ఒడిశా రాష్ట్రాల మావోయిస్టు కేంద్ర కమిటీలో పనిచేసి 2014లో ప్రభుత్వానికి లొంగిపోయిన శ్రీరాముల శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్‌ను సిద్దిపేట పోలీసులు అదుపులో తీసుకున్నారు. ప్రస్తుతం భార్య విమలతో కలిసి మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారంలో ఉంటున్న ఆయన్ను శనివారం అదుపులోకి తీసుకున్నామని సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇతనిపై గతంలో కేసులు ఉన్నందున విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పోలీసులకు లొంగిపోకముందు ఒక కొరియర్ ద్వారా ఆరు తుపాకులు కొనుగోలు చేసినట్లు ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల సిద్దిపేట జిల్లాలో కొంతమంది మాజీ మావోయిస్టులను విచారించగా ఇతని పేరు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐదు తుపాకులను స్వాధీనం చేసుకోగా మరో తుపాకి ఆచూకీ కోసం విచారించేందుకు శ్రీరాములును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బలవంతంగా తన భర్తను తీసుకువెళ్లినట్లు శ్రీరాములు భార్య విమల ఆరోపించారు.

ఆత్మవిశ్వాసంతో జీవించాలి

మిరుదొడ్డి: ప్రతిఒక్కరూ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో జీవించాలని తెలుగు సాహిత్య పరిషత్తు ఛైర్మన్ నందిని సిధారెడ్డి పేర్కొన్నారు. శనివారం దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డితో కలిసి మిరుదొడ్డి మండల పరిధిలోని మోతె ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈఫామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిధారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిధారెడ్డి మాట్లాడుతూ. . విద్యార్థుల్లో సామాజిక స్పృహ రగిలించేలా ఉపాధ్యాయులు బోధించాలని ఆకాంక్షించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి విషయాలకే ఉపయోగించుకోవాలన్నారు. సర్పంచి విజయ, ఎంపీపీ కవిత, ఏఎంసీ ఛైర్మన్ బాపురెడ్డి, వైస్ ఎంపీపీ బాల్‌రాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సిధారెడ్డికి సన్మానం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే.. పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ. 6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
- ★ డా.ఈటీవి - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
- ★ మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ. 2:00)
- ★ ఆయుష్ (మ. 2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా. 9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకోరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 3600, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 3600, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 3600, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: **ఉదయం:** 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

స్టార్ మూవీస్: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

స్టార్ గోల్డ్: ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు



పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చున్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.

రకాలు: మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంయస్.ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

ఎరువులు : హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను అఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

అంతరకృషి : పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు



వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

సిద్దిపేట టు బెంగళూరు.. ఇక సులభం





సిద్దిపేటలోని పాతబస్టాండ్

- ప్రయాణానికి రాజధాని ఏసీ బస్సులు సిద్ధం
- అందుబాటులోకి తెచ్చిన ఆర్టీసీ

న్యూస్‌టుడే, సిద్ది పేట టౌన్

సుదూరమైనా.. సమీపమైనా.. ప్రయాణికులకు అన్ని సదుపాయాలతో కూడిన ప్రయాణ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంగా ఆర్టీసీ పయనిస్తోంది. ఇందుకు వివిధ రకాల బస్సులను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇన్నాళ్లు.. సిద్ది పేట నుంచి బెంగళూరుకు బస్సు సదుపాయం లేదనే భావన పలువురిని తొలచేది. ఈ నేపథ్యంలోనే రాజధాని ఏసీ బస్సులు రెండు సిద్ది పేట డిపోకు కేటాయించారు. తాజాగా బస్సులను రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించారు. సిద్ది పేట నుంచి బెంగళూరుకు నిత్యం ఒకటి చొప్పున ప్రయాణించనున్నాయి. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం..

సిద్ది పేట ప్రాంతానికి చెందిన.. బెంగళూరులో ఐటీ ఉద్యోగాలు చేసే వారు, ఇతర ప్రయాణికుల వినతులు. . డిమాండ్లను పరిగణనలోకి తీసుకున్న సిద్ది పేట ఆర్టీసీ డిపో కొత్తగా రెండు రాజధాని ఏసీ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. ఇవి ప్రతిరోజూ సిద్ది పేట పాత బస్టాండ్ నుంచి బయల్దేరనున్నాయి. హైదరాబాద్, కర్నూలు, అనంతపూర్ మీదుగా బెంగళూరుకు చేరుకోనున్నాయి. సుమారు 15 గంటలతో కూడుకున్న ఈ ప్రయాణం సౌకర్యంగా సాగనుంది. 40 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ బస్సుల్లో పలు సదుపాయాలు కల్పించారు. గతంలో బెంగళూరు వెళ్లాలంటే.. హైదరాబాద్ వరకు వెళ్లి అక్కడి నుంచి ప్రయాణం సాగించాల్సి వచ్చేది. తాజాగా రెండు ఏసీ బస్సులు అందుబాటులోకి రావడంతో ఆ ఇక్కట్లు తీరాయి.

ఇతర రాష్ట్రాలకు..

సిద్ది పేట నుంచి ఇతర రాష్ట్రాలకు పలు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. సిద్ది పేట నుంచి తిరుపతికి సూపర్ లగ్జరీ బస్సు నిత్యం సాయంత్రం 4.30 గంటలకు బయల్దేరుతుంది. ఉదయం 6.30, సాయంత్రం 6.30 గంటల సమయంలో షోలాపూర్‌కు రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు కేటాయించారు. ఆయా బస్సులకు ఇద్దరు చొప్పున డ్రైవర్లను నియమించారు. సెలవు రోజుల్లో ఈ బస్సులు రద్దీగా ఉంటున్నాయి. స్థానికులతో పాటు హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు చెందిన వారు వినియోగించుకుంటున్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం..

– సురేశ్, ఆర్టీసీ డిపో మేనేజర్, సిద్ది పేట



ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ మార్గాల్లో సర్వీసులను నడుపుతున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం క్షేమదాయకం. బస్సులను ఆదరించండి. ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలి. భవిష్యత్తులో మరిన్ని కొత్త మార్గాల్లో నడిపించేందుకు చర్యలు తీసుకుంటాం.

పాత బస్టాండ్ నుంచి సిద్దిపేట-బెంగళూరు బస్సు వేళలు ఇలా..

బయల్దేరు సమయం	చేరుకునే సమయం	తిరిగి బయలుదేరు సమయం	సిద్దిపేటకు వచ్చే సమయం
సాయంత్రం 5.30	మరుసటి రోజు ఉదయం 8.10	రాత్రి 8.15	మరుసటిరోజు ఉ.10.20

రాజధాని బస్సుల్లో సదుపాయాలు..

- ఏసీ సదుపాయంతో ప్రయాణం సాగించవచ్చు
- టీవీ సదుపాయం
- అందుబాటులో అటెండర్ సేవలు
- ప్రతి ప్రయాణికుడికి శుద్ధినీటి పంపిణీ
- విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా దుప్పటి అందజేత
- ప్రతి సీటు వద్ద సెల్ ఛార్జింగ్ పాయింట్ సౌకర్యం
- బస్సు టిక్కెట్లను నేరుగా లేదా ఆన్‌లైన్‌లో www.tsrtconline.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చు

అటవీశాఖ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

సిద్దిపేట అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అటవీ శాఖ ఉద్యోగ ఖాళీలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు తెలిపారు. అటవీ శాఖ రేంజ్, సెక్షన్, బీట్ ఉద్యోగాలకు అర్హులైన బీసీ అభ్యర్థులు అంతర్జాలంలో ఈనెల 21 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడాదికి రూ.1.50 లక్షల లోపు ఆదాయం ఉన్న గ్రామీణ ప్రాంత అభ్యర్థులు, రూ.2 లక్షల లోపు ఆదాయం ఉన్న పట్టణ ప్రాంత అభ్యర్థులు శిక్షణకు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబరు 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 99854 34941 చరవాణిలో సంప్రదించాలని కోరారు.

'పీఎంఈజీపీ'కి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా పరిశ్రమల అధికారి నవీన్‌కుమార్

సిద్దిపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకానికి (పీఎంఈజీపీ) దరఖాస్తులు సమర్పించాలని పరిశ్రమల అధికారి నవీన్‌కుమార్ కోరారు. సిద్ది పేటలో శనివారం ఆయన మాట్లాడుతూ... ఈ పథకం యూనిట్లకు గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం, నగరపంచాయతీ, పురపాలికల్లో 25 శాతం రాయితీ ఇస్తామన్నారు. అభ్యర్థులు 'కేవీఐసీ. ఓఆర్‌జీ. ఐఎన్' వెబ్‌సైట్లో దరఖాస్తు చేయాలని, రాయితీ రుణాలు నిరుద్యోగులు వినియోగించుకోవాలన్నారు.

నవోదయలో క్లస్టర్ స్థాయి బాల్‌గేమ్స్

రేపటి నుంచి ప్రారంభం



నవోదయ విద్యాలయం

వర్గల్, న్యూస్‌టుడే: వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో రెండు రోజుల పాటు జరుగనున్న బాల్ గేమ్స్ సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సోమ, మంగళవారాల్లో జరిగే ఈ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. శనివారం ఆయన పోటీల వివరాలను వెల్లడించారు.. ఫుట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, బ్యాట్మింటన్ పోటీలు అండర్ 14, 17, 19 సంవత్సరాల్లోపు బాలబాలికల విభాగాలలో విద్యాలయంలోని ఆయా క్రీడా మైదానాలలో జరుగుతాయి. తెలంగాణలోని 9 నవోదయ విద్యాలయాలకు చెందిన 300 మంది విద్యార్థులు జట్లుగా ఆయా ఆటల్లో పాల్గొంటారు. ఇందులో ప్రతిభ చాటిన విద్యార్థులతో ఆయా ఆటల పోటీల్లో రీజియన్ స్థాయిలో పాల్గొనే హైదరాబాద్ రీజియన్ జట్టును ఎంపికచేస్తారు. వీరు విజయనగరం(హాండ్‌బాల్), ప్రకాశం-1(బ్యాట్మింటన్), అనంతపురం(బాస్కెట్‌బాల్), కర్ణాటక రాయచూర్(వాలీబాల్), కేరళ మల్లాప్పురం(ఫుట్‌బాల్) నవోదయ విద్యాలయాల్లో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

● వర్గల్ విద్యాలయం నుంచి అదిలాబాద్ నవోదయలో జరిగే అథ్లెటిక్ మీట్‌కు 26 మంది, కరీంనగర్ నవోదయ విద్యాలయంలో జరిగే గ్రౌండ్ గేమ్స్(ఖోఖో, కబడ్డీ)లో పాల్గొనేందుకు 41 మంది విద్యార్థులు, ఇక్కడే జరిగే యోగ, చెస్ అంశాలలో పాల్గొనేందుకు 13 మంది వెళ్లారని ప్రిన్సిపల్ తెలిపారు. అలాగే అదిలాబాద్ నవోదయలో జరిగే క్లస్టర్ స్థాయి ఎగ్జిబిషన్‌లలో పాల్గొనేందుకు వర్గల్ నుంచి 7 మంది విద్యార్థులు వెళ్లారని వివరించారు.